# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 12, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -11 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948




## భారత్-పాక్ యుద్ధం.. మరోసారి స్పందించిన చైనా

- పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నాం
- ఇరు దేశాలు సంయమనం పాటించాలి
- సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి
- ఈ సమస్యను ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు సిద్ధమే

## భారత్-పాక్ ఉద్రిక్తతలు...

### బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన




బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

కస్టమర్లకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆదేశం

సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకింగ్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన కేంద్ర మంత్రి



## భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో

# ప్రధాని మోదీ భేటీ

### త్రివిధ దళాధిపతులు, సీడీఎస్, రక్షణ మంత్రితో ప్రధాని నివాసంలో సమావేశం

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం ఇరు దేశాల మధ్య వాతావరణం వేడెక్కింది. దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట

- ప్రధానితో వరుసగా భేటీ అవుతున్న దోవల్
- భవిష్యత్తులో పాకిస్థాన్ ఎలాంటి ఉగ్రదాడికి పాల్పడినా దాన్ని యుద్ధ చర్యగానే పరిగణన?
- పహల్గామ్‌లో ఉగ్రదాడితో 26 మంది పర్యాటకుల మృతి
- పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత్

మిగతా.. 2లో




### భారత్-పాక్ ఉద్రిక్తతలు.. జై శంకర్‌కు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఫోన్

భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

రెండు దేశాలు చర్చలు జరుపుకోవాలని కోరారు

పరిస్థితులు సద్దుమణిగేలా చూడాలన్న రూబియో..

### ఆపరేషన్ సిందూర్‌లో హతమైన

## టాప్ ఫైవ్ టెర్రరిస్టులు వీరే!

మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులు మృతి

మృతుల్లో లష్కరే, జైషే ఉగ్రసంస్థలకు చెందిన ముఖ్య నేతలు

మే 7న పాక్, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై భారత్ దాడులు

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పలువురు కీలక ఉగ్రవాదులు హతమయ్యారని భారత సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్‌లో మరణించిన ఐదుగురు టాప్ టెర్రరిస్టుల వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. వీరిలో జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు అత్యంత సన్నిహితులైన ఇద్దరు బావమరుదులు కూడా ఉన్నారు. మే 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే



మిగతా.. 2లో

## త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో రోబో



ఢిల్లీ: భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ ఈరోజు వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు.

మిగతా.. 2లో




### భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ...

- అధికారంగా ప్రకటించిన భారత్
- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత

## పాక్ సైన్యం సరిహద్దుల

# దిశగా కదులుతోంది



ఢిల్లీ: పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఘర్షణలపై విదేశాంగశాఖ, మిలిటరీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ , సైన్యానికి చెందిన కర్నల్ సోఫియా ఖురేషీ , వాయుసేనకు చెందిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ పాల్గొన్నారు. తొలుత కర్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ "పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాడి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. అయితే వాటిని భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్,

మిగతా.. 2లో


## వాయుసేన పిలిస్తే యుద్ధంలో పాల్గొంటా!

### గతంలో యుద్ధ విమానాలు నడిపా..



హైదరాబాద్, న్యూస్‌టుడే: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకోవడమే పాకిస్థాన్‌తో సమస్యకు శాశ్వత పరిష్కారమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. భారత్‌తో యుద్ధం జరిగితే పాకిస్థాన్ పతనం ఖాయమని పేర్కొన్నారు. భారత త్రివిధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్య సాహసాలు అద్భుతమని కొనియాడారు. ఒకవేళ పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం మొదలై.. తన తతఅవసరం ఉందని వాయుసేన భావించి పిలిస్తే తప్పకుండా వెళ్లి యుద్ధంలో పాల్గొంటానని తెలిపారు. భారత రక్షణ శాఖలో మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపిన అనుభవం తనకు ఉందని చెప్పారు. గాంధీభవన్‌లో విలేకరులతో

మిగతా.. 2లో




### భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి

- అమెరికా సంచలన ప్రకటన
- భారత్-పాకిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం
- అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చలు సఫలం
- తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

## నీ అబద్ధం తాత్కాలికం...

# మా నిజం శాశ్వతం

### జగన్ పై నారా లోకేశ ఫైర్

- జగన్ పాలనలో ప్రజలు గాలికొదిలేశారన్న లోకేశ్
- నా సొంత నిధులతో మంగళగిరికి సాయం చేశానని వెల్లడి
- సొంత డబ్బు కాబట్టే పసుపు రంగు మిషన్లు ఇచ్చానని వివరణ
- ప్రజాధనంతో పథకాలకు పార్టీ రంగులు వేయలేదని స్పష్టీకరణ



అమరావతి: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు

మిగతా.. 2లో

## మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

### టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దంటూ మీడియాకు కేంద్రం సూచన




మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని వెల్లడి

ఈ మేరకు అడ్వైజరీ జారీ చేసిన ప్రభుత్వం

## మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానెళ్లు విస్తృతంగా కవరేజీ ఇస్తున్నాయి. అయితే, పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్ గార్డ్స్ విభాగాలు అడ్వైజరీ జారీ చేశాయి. "ఇలా తరచుగా ఈ శబ్దాలు వినియోగించడం ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయి. దీంతో వాస్తవంగా అత్యవసర సమయాల్లో వీటిని మోగించినప్పుడు పౌరులు వీటిని తేలికగా తీసుకునే ప్రమాదం ఉంది" అని ప్రభుత్వం తెలిపింది.

## భారత్-పాక్ ఉద్రిక్తతలు... బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన

ఢిల్లీ: భారత్ – పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకింగ్ వ్యవస్థకు కీలక సూచనలు చేశారు. ఖాతాదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది కలగకుండా చూడాలని, నిరంతరాయంగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ భద్రత సన్నద్ధతపై బ్యాంకులు, ఆర్బీఐ, ఎన్పీసీఐ, బీమా సంస్థల ఉన్నతాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాలతో పాటు డిజిటల్ విధానంలో బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏటీఎంలలో నగదు అందుబాటులో ఉండేలా చూడాలని, యూపీఐ సేవలు సజావుగా సాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, దేశ సరిహద్దు ప్రాంతాల్లోని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబాల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, ఈ విషయంలో భద్రతా ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతలు.. జై శంకర్‌కు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఫోన్

### భారత్–పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

ఢిల్లీ: భారత్–పాక్ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలంటూ భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్‌కు యూఎస్ విదేశాంగ కార్యదర్శి రూబియా సూచించారు. జై శంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. రెండు దేశాలు చర్చలు జరుపుకోవాలని కోరారు. పరిస్థితులు సద్దుమణిగేలా చూడాలన్న రూబియో.. అవసరమైతే ఇరుదేశాల మధ్య చర్చలకు సాయం చేస్తామంటూ ప్రతిపాదించారు. భారత్ విధానం ఎప్పుడు కూడా బాధ్యతాయుతంగానే ఉంటుందని జైశంకర్ అన్నారు. అదే విధంగా.. కొన్ని గంటల ముందు.. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు కూడా ఫోన్ చేసి రూబియో మాట్లాడారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, ఇరు దేశాల మధ్య చర్చల అవసరం ఉందని తెలిపారు. వారం రోజుల వ్యవధిలో రూబియో.. జైశంకర్‌తో మాట్లాడటం ఇది రెండోసారి. ఉద్రిక్తతలను తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అలాగే, పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌తో కూడా విడిగా మాట్లాడుతూ, ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం మానుకోవాలని చెప్పారు. మరోవైపు, ఉద్రిక్తతలను చల్లార్చేందుకు తాము నిత్యం సౌదీ అరేబియా, ఇరాన్, ఖతార్, చైనా వంటి దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పారు. గురువారం సౌదీ విదేశాంగ శాఖ సహాయ మంత్రి అడెల్ అల్ జుబేర్ ఢిల్లీకి రావడం తెల్సిందే. అనంతరం శుక్రవారం ఆయన పాక్ చేరుకున్నారు. ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ మునీర్‌తో చర్చలు జరపనున్న వేళ మంత్రి ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## భారత్-పాక్ యుద్ధం.. మరోసారి స్పందించిన చైనా

ఢిల్లీ: భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో మరోసారి చైనా స్పందించింది. ఇరు దేశాలు సంయమనం పాటించాలని గట్టిగా కోరింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించింది. ఈ సమస్యను ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు సిద్ధమేనని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఉద్రిక్తత పెరగడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. భారత్–పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక దళాల ఘర్షణపై చైనా.. శుక్రవారం స్పందించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు. కాగా, భారత్ – పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు' అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. అలాగే.. భారత్–పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్టుగా భారత్ –పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. మొదట ఉగ్రవాదులు దాడి చేశారు కాబట్టి తర్వాత భారత సైన్యం ప్రతిదాడి చేసిందని పరోక్షంగా అంగీకరించారు

## భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి

ఢిల్లీ: భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒక కీలకమైన శాంతియుత పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఒప్పందం కుదరడంలో అమెరికా మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య భవిష్యత్ చర్చలకు మార్గం సుగమం చేస్తుందని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. తొలుత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్' ద్వారా వెల్లడించారు. ఎక్స్ లోనూ ఇదే విషయాన్ని పంచుకున్నారు. "అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, భారత్, పాకిస్థాన్ దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించిన ఇరు దేశాలకు అభినందనలు. ఈ విషయంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు!" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా ఈ వార్తను ధృవీకరించారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఆయన తెలిపారు. "పాకిస్థాన్ ఎప్పుడూ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా, ఈ ప్రాంతంలో శాంతి, భద్రతల కోసం కృషి చేసింది!" అని దార్ వ్యాఖ్యానించారు. మరింత స్పష్టతనిస్తూ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ పరిణామంపై ప్రకటన చేశారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించడమే కాకుండా, తటస్థ వేదికపై విస్తృత అంశాలపై చర్చలు ప్రారంభించడానికి కూడా సమ్మతించాయని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. గత 48 గంటలుగా తాను, జేడీ వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సహా ఇరు దేశాల ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు రూబియో వెల్లడించారు. "శాంతి మార్గాన్ని ఎంచుకున్న ప్రధానులు మోదీ, షరీఫ్ ల విజ్ఞత, వివేకం, రాజనీతిజ్ఞతను మేము ప్రశంసిస్తున్నాము" అని రూబియో తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందం అమలు, తదుపరి పరిణామాలపై ఇరు దేశాల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.

## భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ...

ఢిల్లీ: భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం భారత డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య "సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ"కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. పంజాబ్ నుంచి సామిరా హుస్సేన్ అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హతలేదు.. ఈ భూమి కోసం ప్రాణాలైనా అర్పిస్తాం..



హైదరాబాద్: అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్ కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు. యుద్ధంపై భారత్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. భరతమాత కోసం ప్రాణాలైన అర్పిస్తామన్నారు అసదుద్దీన్ ఓవైసీ. ఆ దేవుడి దయతో మనం ఈ భారత భూమిపై జన్మించామని.. ఈ భూమి కోసమే ప్రాణాలు అర్పిస్తామంటూ పేర్కొన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు.

### ఆపరేషన్ సిందూర్‌లో హతమైన

## టాప్ ఫైవ్ టెర్రరిస్టులు వీరే!

మొదటి పేజి తరువాయి



మే 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత పాకిస్థాన్, పీఓకేలోని లష్కరే తొయిబా, జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థల స్థావరాలపై భారత దళాలు మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ 'ఆపరేషన్ సిందూర్'లో మొత్తం తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయగా, సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆంగ్ల మీడియాలో మృతి చెందిన కీలక టెర్రరిస్టుల జాబితా ప్రచురితమైంది. ముదస్సర్ ఖదాయిన్ ఖాస్ అలియాస్ అబు జుందాల్: ఇతను లష్కరే తోయిబాకు చెందిన కీలక ఉగ్రవాది. ఇతని అంత్యక్రియలను పాక్ సైన్యం అధికారిక లాంఛనాలతో నిర్వహించినట్లు సమాచారం. అంతర్జాతీయ ఉగ్రవాది హఫీజ్ అబ్దుల్ రవూఫ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ (పాక్‌లోని) సీఎం, ఐజీ హాజరైనట్లు తెలుస్తోంది. హఫీజ్ మహమ్మద్ జమీల్: జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థలో కీలక సభ్యుడు. సంస్థ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు ఇతను పెద్ద బావమరిది.

మహమ్మద్ యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ సలీమ్ అలియాస్ సాహబ్: జైషే ముఠాకు చెందిన మరో ముఖ్య ఉగ్రవాది. మసూద్ అజార్‌కు ఇతను మరో బావమరిది. ఐసీ–814 విమాన హైజాక్ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఖలీద్ అలియాస్ అబు అకాస: లష్కరే తోయిబాకు చెందిన టాప్ ఉగ్రవాది. జమ్ముకశ్మీర్‌లో అనేక ఉగ్రదాడులకు ఇతను నేతృత్వం వహించాడు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఆయుధాల స్మగ్లింగ్‌లో కీలకంగా వ్యవహరించేవాడు. ఫైసలాబాద్‌లో ఇతని అంత్యక్రియలకు పాక్ సీనియర్ ఆర్మీ అధికారులు, స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్లు సమాచారం. మహమ్మద్ హసన్ ఖాన్: జైషే మహమ్మద్ ముఠాలో మరో కీలక సభ్యుడు. పీవోకేలోని జైషే ఆపరేషనల్ కమాండర్ ముఫ్తి అస్గర్ ఖాన్ కశ్మీరీ కుమారుడు. జమ్ముకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపించడంలో ఇతనిది ప్రధాన పాత్ర. లష్కరే తోయిబా, జైషే ఉగ్ర సంస్థల కీలక స్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ లక్ష్యంగా చేసుకున్న వాటిలో లాహోర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలో ఉన్న లష్కరే ఉగ్ర శిబిరం కూడా ఉంది. 26/11 ముంబై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ ఇక్కడే శిక్షణ తీసుకున్నారు. అలాగే, జైషేకు చెందిన ప్రధాన కేంద్రమైన బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్‌పైనా దాడి జరిగింది. ఈ దాడిలో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు.

## త్వరలోనే సైనిక కార్యకలాపాల్లో రోబో

మొదటి పేజి తరువాయి



ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ రోబో ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, ఆపరేటర్ల నుంచి అందే ఆదేశాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకుని, సంక్లిష్టమైన పనులను కూడా పూర్తిచేయగల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శాస్త్రవేత్తల బృందం నిరంతరం కృషి చేస్తోంది. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, భారత సైన్యానికి ఈ అధునాతన రోబోలను అందించాలనే లక్ష్యంతో పరిశోధకులు ముందుకు సాగుతున్నట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. ఈ హ్యూమనాయిడ్ రోబోలు అందుబాటులోకి వస్తే, భారత సైనిక సామర్థ్యం మరింత ఇనుమడిస్తుందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భద్రతపై సమీక్ష... త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

మొదటి పేజి తరువాయి

దీనికి ప్రతిగా భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు భారత సైన్యం ప్రకటించింది. ఆ తర్వాత పాకిస్థాన్ వైపు నుంచి వస్తున్న డ్రోన్ దాడిని భారత్ దీటుగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ తన నివాసంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో సమావేశమయ్యారు. దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి కొన్ని గంటల ముందే, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ప్రధానమంత్రి మోదీతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో దోవల్ తరచుగా ప్రధానమంత్రితో చర్చలు జరుపుతున్నారు.

పాకిస్థాన్‌కు షాక్.. కీలక నిర్ణయం దిశగా భారత్?

సరిహద్దుల నుంచి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని భారత్ ఇప్పటికే పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. భవిష్యత్తులో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌పై ఎలాంటి దాడికి పాల్పడినా, దానిని పూర్తిస్థాయి యుద్ధ చర్యగా పరిగణించి, తదనుగుణంగా ప్రతిస్పందిస్తామనే దిశగా కేంద్రం అత్యంత కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సరికొత్త నిబంధనలను రూపొందించినట్లు సమాచారం. గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో ఉత్తర భారతదేశంలోని పలు సైనిక స్థావరాలు, పౌర నివాసిత ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, భారత పటిష్టమైన వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను పూర్తిగా అడ్డుకోగలిగింది. రెండు వారాల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ సంబంధిత ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన క్రూయిజ్ క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

## పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది

మొదటి పేజి తరువాయి



అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, భఠిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపూర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది" "దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం". "పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్య" అని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. 'శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు ఆదంపుర్‌లోని ఎస్–400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తోంద"న్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

## సైన్యానికి దేశం అండగా ఉండాలి.. కిషన్ రెడ్డి పిలుపు




హైదరాబాద్: భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు. భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు.

## చార్‌దామ్ యాత్ర సాఫీగా సాగుతోంది.. సీఎం క్లారిటీ



ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్రపై కొన్ని రూమర్లు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. యాత్ర నిలిపివేయబడిందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. యాత్ర సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతోందని భక్తులకు భరోసా ఇచ్చారు. "చార్‌ధామ్ యాత్ర సజావుగా సాగుతోంది. ప్రజలు ఎలాంటి రూమర్లను నమ్మవద్దు. ఇప్పటివరకు దాదాపు 4 లక్షల మంది యాత్రలో పాల్గొన్నారు. కేదార్‌నాథ్ యాత్రకు కూడా అన్ని సదుపాయాలు కల్పించాం," అని సీఎం ధామి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన వెల్లడించారు. యాత్రకు సంబంధించిన ఇతర వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 1364 లేదా 0135–1364ను సంప్రదించవచ్చని సీఎం ధామి సూచించారు. భక్తులు ఎలాంటి అనుమానాలున్నా ఈ నంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా, కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటారు. ఈ యాత్రకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో, యాత్రకు సంబంధించిన సమాచారంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందిస్తోంది. భక్తులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి

## సీఎం రేవంత్ దూరం..

హైదరాబాద్: భారత్–పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో



జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాల్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

## నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

మొదటి పేజి తరువాయి

వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. "జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ .

## వాయుసేన పిలిస్తే యుద్ధంలో పాల్గొంటా!

మొదటి పేజి తరువాయి



గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మతం అడిగి, ఐడీ కార్డులు చూసి మరీ కుటుంబసభ్యుల ముందే కాల్చి చంపడం అమానవీయ చర్య. ప్రపంచమంతా దీన్ని ముక్తకంఠంతో ఖండించింది. త్రివిధ దళాలు 'ఆపరేషన్ సిందూర్'తో తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసి పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాయి. భారత రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చేశామని పాకిస్థాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌లోని పలు ప్రాంతాలపై పాకిస్థాన్ చేసిన దాడులను మన ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు మూడు డ్రోన్లను కూల్చివేసింది. వ్యక్తిగతంగా నేను యుద్ధం రావాలని కోరుకోవడం లేదు. అయితే ఉగ్రవాదులను మాత్రం అంతమొందించాల్సిందే. సాధారణ పౌరులకు నష్టం చేయొద్దు. నేను 20 ఏళ్ల వయసులోనే భారతదేశ రక్షణ విభాగంలో పని చేశాను' అని ఉత్తమ్ తెలిపారు.

హెలికాప్టర్‌లో షోకు కోసం తిరగడం లేదు

మంత్రులు హెలికాప్టర్‌లో తిరిగేది ప్రజల పనులు తొందరగా పూర్తి చేయడానికే తప్ప షోకు కోసం కాదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంత్రుల హెలికాప్టర్ పర్యటనల గురించి ప్రతిపక్ష పార్టీల ఆరోపణలపై ఆయన స్పందించారు. 'హెలికాప్టర్‌లో ప్రయాణిస్తే గంటకు 300 లీటర్ల ఇంధనం ఖర్చవుతుంది. తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షల వ్యయమవుతుంది. ఒక్కో కార్యక్రమానికి మేము ముగ్గురు లేదా నలుగురు మంత్రులం వెళ్తాం. అదే రోడ్డు మార్గంలో వెళితే.. పోలీసులు, అధికారులు, కాన్వాయి ఖర్చులన్నీ అంతకు మించి అవుతాయి. సమయం కూడా చాలా పడుతుంది. హెలికాప్టర్ గత ప్రభుత్వమే లీజుకు తీసుకుంది. మాకు అదనపు ఖర్చు కేవలం ఇంధనం మాత్రమే. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు రివ్యూకి వెళ్లి సగం రోజులో పూర్తి చేశా. రోడ్డు మార్గంలో వెళ్లి చేయాలంటే నాలుగు రోజులు పడుతుంది. ఇవన్నీ తెలుసుకోకుండా కడుపుమంటతో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి' అని ఉత్తమ్ మండిపడ్డారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్



( జనం రిపోర్టర్ ) : మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలం జూరాల గ్రామంలోని వ్యవసాయ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ గత 11 సంవత్సరములుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో కార్మిక కర్షక ఉన్న చట్టాలను ఎత్తివేసి కార్మికులకు తీవ్ర అన్యాయాన్ని చేస్తుంది ప్రభుత్వ రంగంలో పని చేసే కార్మికులకు భద్రత లేకుండా చేస్తుంది యాజమాన్యాలకు తొత్తులుగా ఉంటూ అంబానీ ఆదానిలాంటి వారికి లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తూ పేదల సబ్సిడీలను రద్దు చేయాలని కార్మిక చట్టాలను రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది కార్మిక కర్షక చట్టాలను రద్దు చేయరాదని కార్మిక వర్గం అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం తగ్గటం లేదని చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారటానికి ప్రయత్నం చేస్తా ఉంది 139 సంవత్సరముల క్రితం ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయించుకుంటే నేడు మోడీ గారి ప్రభుత్వం 12 గంటల పనిని అమలు చేయడానికి చట్టాలను తీసుకొస్తుంది ఉపాధి కూలీలకు సరిపడా బడ్జెట్ను ఇవ్వకపోగా తీరా సగం పని దినాలను తగ్గించిన చరిత్ర కేంద్ర ప్రభుత్వానికి ఉన్నది 12 కోట్ల పది దినాలకు గాను 6 కోట్ల పని దినాలనే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధపడింది దీని మూలంగా వ్యవసాయ కూలీలకు పని దొరకక బస్సులు ఉండాల్సి వస్తుంది 307 కూలి సాధించుకున్నప్పటికీ ఇది ఆచరణకు నోచుకోక తీరా రెండు రోజులు పని చేస్తే ఒకరోజు వేతనం కూలి ఇవ్వటం దారుణం వారంలో ఆరు రోజులు పని కనిపించాలి కనీసం 600 రూపాయల కూలి చెల్లించాలి పనిముట్లు గడ్డపార పారా గంప మొదలగు పనిముట్లు ఇవ్వాలి పని ప్రదేశంలో నీడ వసతి కల్పించాలి నీటి వసతి కల్పించాలి పెండింగ్ కూలీలు చెల్లించాలి సంవత్సరానికి 12 వేల రూపాయలను వ్యవసాయ కూలీలందరికీ చెల్లించాలి. సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొత్త పల్లి గ్రామ నూతన వాల్మీకి సంఘం కమిటీ ఎన్నిక



అమరచింత/ నర్వ/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : జిల్లా కమిటీ పిలుపు మేరకు నర్వ మండలం కొత్తపల్లి గ్రామ వాల్మీకి సంఘం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులు కె.గోవింద్, ప్రధాన కార్యదర్శిలు బి రాములు, ఉపాధ్యక్షులు మేకల కర్రెన,బి నర్సిములు, కోశాధికారి బి.రామచంద్రి, ప్రచార కార్యదర్శి బి.రుక్కన్న, కార్యదర్శి కెంశవులు,కార్య వర్గ సభ్యులు రాజు,సబన్న, మోహన్ బాబు, ఆంజనేయులు,గోవింద్, రామాంజనేయులు, చిన్న అశన్న,సూరి,గౌరవ అధ్యక్షురాలు డీలర్ హన్మంతు.లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్ అడ్వకేట్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నర్సింహ, ఉమాపతి, లక్ష్మన్న, మండల అధ్యక్షులు అయ్యన్న, కృష్ణ, అశోక్, తదితర గ్రామ వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పల్లపు గోవర్ధన్ గారి పేరుమీద అన్నదానం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్‌కి చెందిన శ్రీ పల్లపు గోవర్ధన్ గారి పుట్టినరోజు సందర్భంగా, వారి తమ్ముళ్ళు శ్రీ శివరామ్ గారు మరియు సంతోష్ గారు గొప్ప మానవీయ చర్యగా అన్నదానం నిర్వహించారు. సోదరుడి పేరు మీద నిర్వహించిన ఈ కార్యక్రమం సానుకూలతను పంచుతూ ఎంతో మందికి ఆకలిని తీరుస్తూ ఆదర్శంగా నిలిచింది.ఈ అన్నదాన కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదిలిలోని కాలేజీ రోడ్డులోని ఒక ప్రముఖ ప్రాంతంలో నిరుపేదలకు వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఉచిత భోజనం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా మానవతా విలువలు ఎంత గొప్పవో నిరూపించబడినది. పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు ఇలా సామాజిక సేవల రూపంలో జరుపుకోవడం స్ఫూర్తిదాయకం. ఈ భోజన కార్యక్రమం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలిచేలా ఉంది.శ్రీ పల్లపు గోవర్ధన్ గారికి జన్మదిన శుభాకాంక్షలతో పాటు, ఇలాంటి మంచి సంకల్పాలను ముందుకు తీసుకెళ్లే తమ్ముళ్ళకు మరియు సహకరించిన ఫౌండేషన్లకు హృదయపూర్వక అభినందనలు.

## హెూప్స్ ఫౌండేషన్ సేవలో నిస్వార్థ పయనం




పొదిలి ( జనం రిపోర్టర్ ) : సామాజిక సేవ అనేది కేవలం పదంగా కాదు, అది ఒక జీవన విధానం. అదే జీవిత మార్గాన్ని ఎంచుకొని, నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నది హెూప్స్ ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ వారి సహకారంతో, ప్రామాణికతతో, సంకల్పంతో నిరంతరంగా అనేకమంది పేదవారికి, దివ్యాంగులకు, నిరాశ్రయులకు ఆశగా నిలుస్తోంది.ఈ గొప్ప సేవారథంలో భాగంగా, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని గమనించి, హెూప్స్ ఫౌండేషన్ వారి పెద్ద మనసు చాటుకున్నారు. గత కొన్ని నెలలుగా ప్రతి నెలా ఒక నెలకి సరిపడినట్లు అవసరమైన రేషన్ సరుకులను అందిస్తూ, నిజమైన మానవత్వాన్ని నిరూపిస్తున్నారు.మే 2025 నెలలో కూడా, గత నెలల తరహాలోనే, అవసరమైన నిత్యావసర సరుకులను సమర్పిస్తూ, దివ్యాంగుల పట్ల తమ ప్రేమను, ఆదరణను మరొక్కసారి వ్యక్తపరిచారు. ఇది కేవలం దాతృత్వం కాదు, ఇది ఒక స్ఫూర్తి. అవసరమున్నవారిని ఆదుకోవాలన్న శ్రద్ధకు ప్రతిరూపం.ఈ సేవా పయనంలో హెూప్స్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు చూపిస్తున్న ప్రతీ అడుగు ప్రేమతో నిండినది, కృతజ్ఞతతో గుర్తుంచుకునేలా ఉండేది. ఈ సంఘర్షణ పైన దారి చూపుతూ, మరెన్నో సేవా సంస్థలకు మార్గదర్శిగా నిలుస్తోంది.సమాజంలో మార్పు రావాలంటే, ఎవరో ఒక్కరిని కాదు మనందరినీ కావాలి. హెూప్స్ ఫౌండేషన్ మనందరికి ఒక జ్ఞాపకం మనం కోరుకుంటే మంచి మార్పు సాధ్యమే!

## మానవత్వానికి చిరునామా హెూప్స్ ఫౌండేషన్




పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈ కాలంలో స్వార్థం నిండిన ప్రపంచంలో, కొంతమంది మనుషులు తమ కాలం, సంపద, శక్తిని ఇతరుల భళికి కేటాయిస్తూ మానవత్వాన్ని బతికిస్తున్నారు. అలాంటి ఉదాత్త హృదయంతో సాగుతున్న సేవా సంస్థే హెూప్స్ ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ వారి సేవా యాత్ర కేవలం ఒక మార్గమే కాదు అది వేల మంది జీవనాన్ని ప్రకాశవంతం చేసే దీపశిఖ.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారిచే నిర్వహించబడుతున్న దినసరి భోజన పంపిణీ కార్యక్రమాన్ని గమనించిన హెూప్స్ ఫౌండేషన్ సభ్యులు, ప్రతినెలా వారి అవసరాలకు సరిపడ నిత్యావసర సరుకులు అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఇప్పుడు అమ్మ దీవెన ఫౌండేషన్ కు కూడా అదే విధంగా సాయం చేయడం జరిగింది. మే 2025లో, రెండు ఫౌండేషన్లకూ నెలరోజులకి సరిపడ రేషన్ సరుకులను అందించడంతో, హెూప్స్ ఫౌండేషన్ వారి మనసు ఎంత గొప్పదో సమాజానికి మరోసారి తెలియజేశారు.అమ్మ దీవెన ఫౌండేషన్, అనాథలు మరియు వృద్ధుల సేవలో నిమగ్నమైన ఒక ప్రేమ నిండి ఉండే సంస్థ. ఈ సంస్థకు మొదటి నుంచి మానవతా విలువలే ఆధారంగా ఉన్నాయి. అలాంటి సంస్థను గుర్తించి, వారికి భోజన సరుకులు అందించడమే కాక, వారితో సేవా బంధాన్ని పంచుకుంటూ ముందుకెళ్తున్న హెూప్స్ ఫౌండేషన్ ఆదర్శంగా నిలుస్తోంది.ఈ దాతృత్వానికి రూపం ఇచ్చే హెూప్స్ ఫౌండేషన్ సభ్యులు, తమ క్రియాశీలతతో రెండు సేవా సంస్థల జీవనయానాన్ని మరింత మేలుగా మారుస్తున్నారు. ఇది కేవలం ఒక సహాయం కాదు ఇది ఒక భావన. అవసరమున్నవారిని గుర్తించే మనసు, వారు ఎదుర్కొంటున్న బాధను తమదిగా భావించే మనఃస్థితి ఇవే హెూప్స్ ఫౌండేషన్ పునాది.ఇవాళ "సేవ" అనే పదానికి అర్థం తెలుస్తే, అది హెూప్స్ ఫౌండేషన్ లాంటి వాళ్ల వల్లే.ఈ నిస్వార్థ ప్రయాణం మరెన్నో ఫౌండేషన్‌లకు స్ఫూర్తిగా నిలుస్తూ, "ఒక్క మనిషి మారితే, సమాజమంతా మారుతుందన్న నిజాన్ని" నిరూపిస్తుంది.

## జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళి



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ రక్షణలో అమరుడైన జవాన్ మురళి నాయక్ , పోరాటం చిరస్మరణీయం జిల్లా ఆధ్వర్యంలో ఆ వీరుడి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినటువంటి కార్యక్రమంలో రాష్ట్ర వైద్యశాఖ చైర్మన్ అదేవిదంగా వెస్ట్ ఇంచార్జి జాన్ బాబు ,జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుధీర్ బాబు ,తూర్పు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు రెహ్మాన్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అమరుడైన జవాన్ మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు

## ఖని "లో యాల పాలాలేని మున్సిపల్ కుళాయిలు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 10. గోదావరిఖనిలో కొన్ని డివిజన్లో మున్సిపల్ కుళాయిలు నేటి సరఫరా ఇష్టానుసారంగా సరఫరా చేస్తున్న కనీసం డివిజన్ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండానే, గత 15 రోజుల నుండి సమయపాలన లేకుండా నీటి సరఫరా చేస్తున్నారు. ఒకరోజు 10 :45 నిమిషాలకు ఒక రోజు మధ్యాహ్నం 1:00 కి నీటి సరఫరా చేస్తున్నారు అది కూడా ఇష్టానుసారంగా ఉదయం 11:00 నుండి 12:00 గంటల లోపు, ఒకరోజు మధ్యాహ్నం 1:00 నుండి 3:00 గంటల లోపు నీటి సరఫరా కొనసాగిస్తున్నారు. మూడు రోజుల క్రితం అదనపు కలెక్టర్ అరుణ శ్రీ రోజు 45 నిమిషాలు నీటి సరఫరా ఉంటుందని ప్రకటన చేశారు, కానీ 45 నిమిషాలు కాదు 30 నిమిషాలు వచ్చుడే గగనం, వచ్చే నీరు పైపు ద్వారా ప్రెజర్ తో రావడం లేదు చిన్నగా ధారలాగా వస్తుంది, కొంతమంది ఇంటిపై ట్యాంకీలు పెట్టుకొని మోటార్లు బిగించుకొని ఇంటి పైకి సరఫరా చేసుకుంటున్నారు. దానివల్ల మిగతా వాళ్లకు చిన్నగా ధారా వస్తు, కనీసం కుండీల లోకి, డ్రంబులలోకి నీరు రావడం లేదు, దానితో కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మోటర్లు పెడుతున్న వారిపై మున్సిపల్ అధికారులు వెంటనే చర్య తీసుకొని ప్రజల అవసరాల దృష్ట్యా సమయాన్ని మార్చాలని ఒకరోజు ఉదయం సమయం 5:00 నుండి 6:00 వరకు, ఒకరోజు సాయంత్రం 6:00 నుండి7:00 నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు, ఎందుకంటే కొన్ని కాలనీ ప్రజలు ప్రొద్దున పనులకు వెళ్లి సాయంత్రం వస్తారు, అటువంటి వారికి నీటిని పట్టుకునే సమయం లేదు కాబట్టి సమయాన్ని మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆపరేషన్ సింధూర్

### విజయవంతం కావాలని మాధవధారలో ఎమ్మెల్యే పూజలు





మాధవధార ( జనం రిపోర్టర్ ) : ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని మాధవధార కుంచుమాంబ అమ్మవారి ఆలయంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శనివారం పూజలు చేశారు. ఆయనకు 50వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ స్వాగతం పలికారు.భారత సైనికులు,ప్రజలు క్షేమంగా ఉండాలని పూజలు చేశారు.ఉగ్రవాదాన్ని పోషిస్తూ భారతదేశంలోని అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుంటున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. దేశ భద్రత కోసం సరిహద్దులలో పోరాడుతున్న భారతీయ సైనికులు క్షేమంగా ఉండాలని వరప్రసాద్ కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ సురేష్ బాబు,51వ బిజెపి అధ్యక్షులు తమ్మినేని పద్మజ, 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి, తాతినేని శ్రీనివాస్, కిల్లి శ్రీరామ్మూర్తి,దిలీప్ రాజు,సనపల నరసింహస్వామి, రామరాజ్యం, మూల వెంకట్రావు,దవళకుమారి, శాంతి,సనపల నాగచంద్రుడు, ఉదంతరావు, సనపల నారాయణస్వామి,పొన్నాడ రాంబాబు,కూటమి నాయకులు ఉన్నారు.

## శ్రీయాస్ బ్యూటీ అకాడమీలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షా



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్పల్లి ( జనం రిపోర్టర్ ) : ఈనెల 12, 13, 14 తేదీలలో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ, బోయిన్‌పల్లి బ్రాంచ్ లో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ కార్యక్రమం ఉంటుందని అకాడమీ సీఈఓ శ్రీలత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత గౌడ్ మాట్లాడుతూ సమయం ఉదయం గం. 11 నుంచి మధ్యాహ్నం గం. 2 వరకు వర్క్ షాప్ ఉంటుందని, ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3 నెలల ఇంటర్న్‌షిప్ మణికొండ, సుచిత్రా, కొంపల్లి, బోయిన్‌పల్లి బ్రాంచ్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. చివరి నమోదు మే 11 వ తేదీ వరకు అని తెలియజేశారు. స్థలాలు పరిమితంగా ఉన్నాయని, ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండని శ్రీలత గౌడ్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ ను (9989610703) సంప్రదించాలని కోరారు.

## ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు....

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....-గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 10. భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ పర్యవేక్షణలో, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు, ముఖ్యగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్, పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో గోదావరిఖని ఏసిపి, ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే, సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసిపి తెలిపారు.ఇట్టి తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్, రమేష్, శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులను బానిసలుగా మార్చే4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : కార్మికులాని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దుకోరకు మే20 సమ్మె జయప్రదం చేయాలని కార్మికసంఘాలు ఉమ్మడి సదస్సులి... రేపల్లె ఆదర్శకాలేజీలో జరిగినా ఉమ్మడిసదస్సుకి ఎఐటియుసి నాయకులు సింగం.వాణి శ్రీ,సిఐటియు నాయకులు కె.ఝాన్సీ,ఐఎఫ్టియు నాయకులు శివనాగులు,ఏఐఎఫ్టియు నాయకులు కె.వాణి అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, ఐఎఫ్టియు నాయకులు మేకల.ప్రసాద్ లు,రైతుకూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకులు ఎం.శోభారాణి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్యామేలు మాట్లాడుతూలి కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలును మే20 దేశవ్యాప్త సమ్మెతో ఉమ్మడిగా తిప్పికొడదాము అని.....ఎఐటియుసి నాయకులు ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపు.. ఈ సదస్సులో పాల్గొన్న ప్రధానవ్యక్తులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలి,జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలి,కనీసవేతనం రూ26 వేలు ఇవ్వాలి,ధరల పెరుగుదలకు పరిహారంతో పాటు 5సంవత్సరాలకోసారి కనీసవేతనాల సవరణ చేయాలి.కేంద్రంలో 8వ వేతన సంఘాన్ని,రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని నియమించాలి.ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అగ్నిపథ్ స్కీములను రద్దుచేయాలి, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టీకరణ రద్దుచేయాలి. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలి,ప్రభుత్వ శాఖల్లో,ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీల భర్తీచేయాలి,8గంటల పనిదినం అమలు చేయాలి,వాణిజ్యీకరణ,కేంద్రీకరణ, మతతత్వీకరణలను ప్రోత్సహించేందుకు రూపొందిన నూతన విద్యా విధానాన్ని రద్దుచేయాలి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.ఈపీఎస్ కనీస పెన్షన్ రూ9 వేలుగా నిర్ణయించాలి,ధరల పెరుగుదలకు పరిహారం జత చేయాలి.ఏ స్కీములు వర్తించని వారికి కేంద్ర,రాష్ట్ర నిధులతో నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి,బిల్డింగ్ సామాజిక భద్రతా పథకాల్ని పునరుద్ధరించాలి.ఈశ్రమలో నమోదైన వారందరికీ సామాజిక భద్రత కల్పించాలి,ముఠా,రవాణా తదితర కార్మికులకు సంక్షేమ బోర్డులుని ఏర్పాటు చేయాలి,లేబరు వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరించాలి.కార్మిక చట్టాలను తనిఖీ చేసే లేబర్ అధికారుల విధానాన్నిపునరుద్ధరించాలి,స్విగ్గీ,ఓలా,ఊబర్ వంటి ప్లాట్ఫాం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కార్మిక చట్టాలు వర్తింప చేయాలి,వలస కార్మికులకు రక్షణ కల్పించేలా జాతీయ వలస విధానాన్నిరూపొందించాలి,అంగన్వాడీ,ఆశా, మధ్యాహ్నభోజనం వంటి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీసవేతనాలు, సామాజిక భద్రత,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలుచేయాలి, రైతులుకి మద్దతుధర కల్పించాలని కోరుతూ జరిగే మే20 సమ్మెలో రేపల్లె ప్రాంతంలో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఉమ్మడిగా పిలుపు ఇచ్చారు.ఉమ్మడి సదస్సులో సిఐటియు,ఎఐటియుసి,ఐఎఫ్టీయూ, ఏఐఎఫ్టీయూ న్యూ కేంద్ర కార్మిక సంఘాలు నాయకులు పి.నాగాంజనేయులు, ఈశ్వరరావు, జి.బాలాజీ,కెవి.లక్ష్మణరావు, పి.బిక్షాలు,కోన.శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## మీసేవ జిల్లా ఉపాధ్యక్షుడిగా యం శంకర్




అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధినర్వ ( జనం రిపోర్టర్ ) : మీసేవ అసోసియేషన్ నూతన కమిటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా రెండవ సారి నర్వ మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ ను రాష్ట్ర కమిటీ నియమించింది.శనివారం నారాయపేట జిల్లా కేంద్రం లోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నూతన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నిర్వాహకులకు మీసేవ అసోసియేషన్,మీసేవ ఫెడరేషన్ గురించి జిల్లాలోని ఆయా మండలాల మీసేవ నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలు చేశారు.జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నర్వ మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా శంకర్ కు తోటి మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బిసోళ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బిసోళ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు శనివారం మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ శ్రీధర్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఉన్నతమైన పదవులను రానున్న రోజుల్లో అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి....

## మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 10. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా




అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ, ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలకే ఇండ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజ ప్రకాష్ గౌడ్



చిగురుమామిడి మండలం(జనం రిపోర్టర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం, నేడు రాష్ట్రంలో అమలు చేస్తూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నదని చిగురు మామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజ ప్రకాష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి పథకాన్ని అర్హులైన పేదలకు అందజేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే అది చూసి ఓర్వలేక సోషల్ మీడియా వేదికగా కొంతమంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వల హయాంలో వెనుకబడ్డ హుస్నాబాద్ నియోజకవర్గం వేలకోట్ల రూపాయలతో నేడు అభివృద్ధిలో పదంలో దూసుకెళ్తుందని,ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు . చిగురుమామిడి మండలంలో కొంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వాన్ని బదునం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకోవడం దారుణమని అన్నారు .ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ కూడా అండగా నిలుస్తారని, ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజలు మళ్ళీ ఓటు రూపంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# ముస్లింలకు పెద్దపీటగా వహిస్తా.. మాజీ సీఎం జగన్



మడకశిర జనం రిపోర్టర్: మడకశిర నియోజకవర్గం నుండి సమన్వయకర్త ఈరలక్కప్ప వైకాపా కేంద్ర పార్టీ కేంద్రాలయం తాడేపల్లి నుండి వచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ వైకాపా పెద్దలతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ బలోపేతంపై మరియు పలు విషయాలను చర్చించినట్టు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా వైకాపా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసినట్లు ఈరలక్కప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి తప్పకుండా అభివృద్ధికి పాటు పడతానని యువకులకు మరియు నిరుద్యోగులకు గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లిం నాయకులు జాబి ఉల్లా తో నియోజకవర్గము లో ఉన్నటువంటి ముస్లింలకు పెద్దపీటం వహిస్తానని జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు మరియు కార్యకర్తలకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. మడకశిర నియోజకవర్గం నుండి ముస్లిం నాయకులు వాసిం బేగ్ గంగుల వాయి పాల్యం చాంద్ బాషా సీనియర్ నాయకులు సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు

# దండమూడి లో తల్లికి వందనం..



పొన్నూరు మే 10. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామంలోని ఓసి అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లికి వందనం కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్త పిడి విజయలక్ష్మి నిర్వహించారు. చిన్నారుల చేత తమ తల్లిదండ్రులకు అమ్మమ్మలకు నమస్కారం చేయించి వారి దీవెనలను అందించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రాథమిక దశనించే విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలను నేర్పించటం ఆరోగ్య పరిరక్షణ తోపాటు పౌష్టికాహారం ప్రతిరోజు క్రమం తప్పకుండా అందిస్తామని కార్యకర్త పిడి విజయలక్ష్మి పేర్కొన్నారు. చిన్నారులకు ఆయురారోగ్యాలు కలుగుతాయని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యకర్త వీడి విజయలక్ష్మి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ ప్రధానం..




పొన్నూరు మే 10 .జనం రిపోర్టర్:చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధీర్ సన్నికంటికు తమ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "అస్సెసింగ్ ద ఇంపాక్ట్ ఆఫ్ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్ ఇన్ డిటర్మినింగ్ ద కస్టమర్ బయ్యింగ్ ఇంటెన్షన్స్. ఏ స్టడీ అమాంగ్ ద సౌత్ ఇండియన్ బ్రాండెడ్ గోల్డ్ జువెల్లరీ కస్టమర్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శివకోటిరెడ్డి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 స్కూపస్ జర్నల్ పబ్లికేషన్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధీర్ సన్నికంటిను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

# కొరియోగ్రాఫర్ శ్రాష్టి వర్మా పై ఎఫ్.ఐ.ఆర్ .కేసు నమోదు చేసిన గుంటూరు పోలీసు



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : సినీ కొరియోగ్రాఫర్ శ్రాష్టి వర్మా స్వతంత్ర సమరయోధులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మే 9-5-2025 శుక్రవారం సాయంత్రం 3 సెక్షన్ల కింద సినీ కొరియోగ్రాఫర్ శ్రాష్టి వర్మా పై ఎఫ్ .ఐ .ఆర్. నమోదు చేసిన గుంటూరు నగరంపాలెం పోలీసులు ఎఫ్ .ఐ. ఆర్. నెంబర్ (168/2025) ఈ సందర్భంగా జిల్లా నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కరీం మాట్లాడుతూ బాధ్యత కలిగిన జిల్లా ఎస్పీ గారికి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా బృందం పక్షాన అభినందనలు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పోలీస్ అధికారుల పై అదేవిధంగా కోర్టు న్యాయస్థానం పై నమ్మకం ఉందని తెలియజేస్తూ ఇకనుండి భారతదేశ స్వతంత్ర సమరయోధుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడినటువంటి సందర్భం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్యశాఖ అధ్యక్షులు జాన్ బాబు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుధీర్ బాబు మైనార్టీ నాయకులు రెహమాన్ నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా నాయకులు తన్వీర్, మీరావాలి, ఏసు బాబు, జానీ, మోషే, గౌస్, బాబు, తదితరులు పాలుగోన్నారు

# మురళీనాయక్ త్యాగాన్ని దేశం ఎన్నిటికీ మరువదు:- కందుల వేణు వర్ధన్



పొన్నూరు మే 10. జనం రిపోర్టర్:జమ్మూ కాశ్మీర్ లో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీనాయక్ త్యాగాన్ని దేశం ఎన్నిటికీ మరువదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. శనివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఎంతో కష్టపడి భారత సైన్యంలో చేరిన తెలుగుబిడ్డ 25 సంవత్సరాల చిన్న వయసులోనే భరతమాత రక్షణకోసం తన ప్రాణాలు అర్పించి దేశానికీ ఆదర్శంగా నిలిచాడని కందుల తెలిపారు .పుట్టెడు దుఃఖంలో ఉన్న మురళీనాయక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి విశ్వాసం తెలియజేసారు మురళీనాయక్ ధైర్యసాహసాలు త్యాగాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పహల్గామ్ దుర్ఘటనలో అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణమైన పాకిస్తాన్ ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని సరిదిద్దుకుంటే మంచిదని వెర్రి అవేశం మూర?త్వంతో సరిహద్దులో అమాయక ప్రజల పై కాల్పులు జరవడాన్ని పాకిస్తాన్ తక్షణమే ఆపేయాలని అన్నారు మన జవాన్లు భారతదేశ అన్నీ కాపాడి ప్రజల ప్రాణాలు రక్షించారని అన్నారు భారత్ ఎప్పుడూ తలవంచదని ఎప్పుడూ వెనకడుగు వేయదని శాంతిని కోరుకుంటుందని అవసరమైతే దిమ్మతిరిగే సమాధానం కూడా చెబుతుందని కందుల వేణు వర్ధన్ తెలిపారు.

# శ్రీ మొగధారమ్మ తల్లి పుట్టింటి కార్యక్రమం ప్రారంభించిన మాజీ మంత్రి



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : నియోజకవర్గంలోని నిజాంపట్నం మండల కేంద్రంలో గత మూడు రోజులుగా గ్రామ దేవత మోగదారమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం గ్రామదేవత మోగధరమ్మతల్లి పుట్టిటి కార్యక్రమాన్ని మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ నిజాంపట్నం మండలం గ్రామదేవత తిరునాళ్లకు పరిసర ప్రాంత ప్రాంతాలతో పాటు అనేక ప్రాంతాల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వెళదిగవస్థారన్నారు . ఆదివారం రాత్రి సిడిమాను మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా తగిన ఏర్పాట్లను చేయాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభయ మానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారుసోమ

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




శింగనమల ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజిఈ ఏ) నూతన కార్యవర్గంను శనివారం శింగనమల తాలూకాలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనందు ఎన్నికల నిర్వహణ అధికారిగా బి. వేణుగోపాల్ మరియు సహాయక ఎన్నికల ఎన్నికల నిర్వహణ అధికారిగా కే. సి. నాగరాజు వ్యవహరించారు. ఈ కమిటీ ఎన్నిక చేయబడిన నాటినుండి 3 సంవత్సరములు కాల పరిమితి ఉంటుందని తెలిపారు. శింగనమల తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం లో అధ్యక్షులుగా %వీ%. శ్రీరాములు(వైద్య ఆరోగ్యశాఖ), సహా అధ్యక్షులుగా వి. పవన్ కుమార్ (ట్రెజరీ శాఖ), ఉపాధ్యక్షులుగా వి.అశ్వర్థ నారాయణ (వైద్య ఆరోగ్యశాఖ) డి. సుధాకర్, (వైద్య ఆరోగ్యశాఖ) కే. నారాయణరెడ్డి (ట్రెజరీ శాఖ) ఆర్. భాగ్యశ్రీ (సచివాలయ శాఖ), కార్యదర్శి గా ఎం. శ్రీనివాసులు (విద్యాశాఖ), సహాయక కార్యదర్శులుగా జి. రియాజ్ భాషా (సచివాలయ శాఖ ) పి. సునాలిని ( స్త్రీ శిశు సంక్షేమ శాఖ) ఎం. సుధాకర్ (సచివాలయ శాఖ), మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి గా ఏ. అంజలి (సచివాలయ ఏయన్ఎం) ఎన్నుకున్నారు.

# ఇల్లు కూలిపోయిన వారికి వారి వంతు సహాయం జెకె ట్రస్ట్. జమాల్ ఖాన్ ఆయుర్వేదవైద్యులు




ఎటపాక ( జనం రిపోర్టర్ ) : కూనవరం మండలం కూనవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండు కుటుంబాల వారికి జెకె ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ జమాల్ ఖాన్ గారు సిమెంట్ రేకులు ఐరన్ పైపులు అందించడం జరిగింది ఇంటి యజమానురాలు అయినా బల్లా ఉమా దుర్గ, వేమున లావణ్య, ఇరువురు మాట్లాడుతూ జమాల్ ఖాన్ గారి ఇలంటి నిస్వార్థపరుడు అయినా జమాల్ ఖాన్ గారు మాలాంటి నిరుపేద కుటుంబాలకు అండ దండగా ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుని నేనున్నాను అంటూ ముందుండి ఆ సమస్యను తీర్చి వారికి కళ్ళల్లో ఆనందాన్ని నింపే ఈ మహనీయుడు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని ఆ దేవుని కోరుకుంటున్నామని వారు తెలియజేసారు, అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు యడవల్లి భాస్కరరావు, బరపాటి ప్రకాష్ రావు, చెలికాని ఉమామహేశ్వరరావు, హెచ్ రాము, మాట్లాడుతూ కులం మతం పార్టీలకు ప్రాంతం లేకుండా ప్రతి ఒక్కరిని ఆదరిస్తూ ఇల్లు కాలిపోయిన వారికి ఇంటి నిర్మాణానికి ధనవంతు సహాయం అందిస్తూ చనిపోయిన కుటుంబాలకు నేనున్నాను అంటూ కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తూ నీటి కొరత ఉన్న ప్రాంతాలలో బోర్లు వేయిస్తూ రహదారి సౌకర్యం లేని ప్రాంతాలలో రహదారి సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రతి ఒక్కరి సమస్యని తన సమస్యగా గుర్తించి ఆ సమస్యలను తీర్చే విధంగా ధనవంతు తాను ప్రయత్నిస్తూ ముందుకు నడుస్తున్న మా జమాల్ ఖాన్ కి మా మండలం నుండి మేం ఎంతో రుణపడి ఉన్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ హేమంత్ గాంధీ, జెకె ట్రస్ట్ సభ్యులు ఎస్ డి షఫీ, ముస్లిం మిత్రులు మసీద్ గురువుఉమర్, షేక్ భాష, ఉస్మాన్ గ్రామ పెద్దలు దికొండ రమణ, డాక్టర్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి



జనం న్యూస్ నార్పల : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వెంకట్ వకుల ఫౌండేషన్ క్రికెట్ ఛాంపియన్స్ కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా జైలు సూపరింటెండెంట్ షఫీ ఉర్ రహమాన్ ముఖ్యఅతిథిగా హాజరై వెంకట్ వకుళ ఫౌండేషన్ క్రికెట్ ఛాంపియన్స్ కప్ క్రీడా పోటీలను ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడల పోటీలను ప్రోత్సహించాలని, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు పోటీలకు దూరమవుతున్నారని జిల్లా జైలు సూపరిండెంట్ తెలిపారు. ఇలాంటి తరుణంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ ఛాంపియన్స్ కప్ పెడుతూ ఈ క్రికెట్ ఛాంపియన్స్ కప్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండవ బహుమతిగా 25 వేల రూపాయలు అందజేస్తుండటం అభినందనీయ్యమని పేర్కొన్నారు.




ఎప్పుడు లేని విధంగా దాదాపు 70 క్రికెట్ టీములు నమోదు చేసుకోవడం చాలా గర్వకారణంగా ఉందని వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట్ నరసానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ వకుళ ఫౌండేషన్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వి ఆర్ పురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేతలకు జేకేసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ నగదు బహుమతు లు..

## ఆటలు ఆడాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి జమాల్ ఖాన్




ఎటపాక మే 10 జనం రిపోర్టర్:వి ఆర్ పురం యువత స్ఫూర్తిదాయకమైన జాతీయ క్రీడల్లో ప్రతిభను కనబరచాలని ఆటలే ఆరోగ్యాన్ని కాపాడుతూ దేశ ప్రతిష్టతను పెంచుతాయని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ యువతను ఉద్దేశించి మాట్లాడినారు. వి ఆర్ పురం మండలంలో గత నెలలో ప్రారంభమైన క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం విజేతలకు నగదు మరియు షీల్డ్ కప్పులను అందజేశారు. రన్నర్స్ కు మొదటి ప్రైజ్ మనీ 20 వేల రూపాయలతో పాటు విన్నర్స్ కు మరియు నిర్వహణకు గాను 50 వేల రూపాయలను తన ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లో విఆర్ పురం విజేతగా నిలిచింది రన్నర్లుగా అడివి వెంకన్న గూడెం క్రీడాకారులు ఉన్నారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేటి యువత దురలవాట్లకు దురు వ్యసనాలకు దగ్గరవుతున్నారని దానితో మంచి భవిష్యత్తు కోల్పోతున్నారని ఆరోగ్యం కుటుంబ ఆర్థిక వ్యవస్థ పై దాని ప్రభావం పడుతుందని అందుకే క్రీడల వైపు దృష్టి సారించి ఆరోగ్యంతో పాటు మంచి అలవాట్లను శరీరధారుద్యాన్ని పెంచుకొని దేశ భవిష్యత్తును తమ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. ఏజెన్సీలో యువత లో మంచి ప్రతిభ పాటవాలు ఉన్నాయని వాటిని వెలికి తీసి క్రీడల్లో ప్రతిభ కనబరచాలని జాతీయస్థాయిలో కూడా ఎన్నిక కాబడి దేశానికి ఉన్న ఊరికి కన్నవారికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యాల రామారావు. మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాలమన్ రాజు. ముత్యాల శ్రీరామ్, జంగాల మల్లికార్జునరావు జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, నటరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి

## చేపల ఉత్పత్తిదారుల కంపెనీతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి..

### ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్...



చిగురుమామిడి ( జనం రిపోర్టర్ ) :వినియోగదారుల కు నాణ్యమైన చేపలను విక్రయిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని,చేపలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని పెసరిపల్లెలో సుందరగిరి పెద్దమ్మ తల్లి చేపల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ను నాబార్డ్ సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అలాగే లైవ్ ఫిష్,నాణ్యమైన చేపలు కొర్రమీను,రవ్వలు,బొచ్చేలు, బంగారు తీగ చేపలను విక్రయించనున్నట్లు పెసరి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఎఫ్ పి ఓ సి ఈ ఓ పెసరి రాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్, కొమురయ్య,పెసరు ఐలేష్, సదానందము,లింగయ్య,రెడ్డి మల్లేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సోదరుభావంతో నడుచుకోవాలి

## సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టె పోస్టులు పెట్టొద్దు

### సిఐ ప్రకాష్ గౌడ్



చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున శాంతి సమావేశము నిర్వహించారు.కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ.. భారత్ పాకిస్తాన్ ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ఉద్రిక్తలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఆవాంచనియా సంఘటనలు జరగకుండా ప్రజలందరూ కులాలకు మతాలకు అతీతంగా సోదరుభావంతో నడుచుకోవాలని,సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని,ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే ప్రసంగాలు,సోషల్ మీడియా పోస్టులు చేసుకోవద్దని,మథాలను ఉద్దేశించి కించపరిచే విధంగా ఎవరు కూడా వ్యవహరి%శీ%చకుడదని, నిబంధనలు ముల్లంగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో ఎస్ఐలు సురేందర్, మనీషా, శాంతి సమావేశ సభ్యులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి

## ఆలయంలో దీక్ష తీసుకున్న వెయ్యి మంది స్వాములు...

### భక్తులతో కిక్కరేసిపోయిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం...

### దిన దిన అభివృద్ధి చెందుతున్న పాము బండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం...



చిగురుమామిడి ( జనం రిపోర్టర్ ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పాంబండ శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం శనివారం ఆంజనేయస్వామి దీక్ష పరులతో పాటు,భక్తులతో కిక్కిరిసి పోయింది.కోరిన కోరికలు తీర్చే ఈ ఆంజనేయ దేవస్థానంకు తెలంగాణలోని పలు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వారి మొక్కులు చెల్లించుకోన్నారు.పంచముఖ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని దాదాపు వెయ్యి మంది స్వాములు ఏక దశ మండల దీక్ష తీసుకున్నారు.భక్తుల రాకతో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆలయ ప్రాంగణంలో నూతనంగా అన్నీ హంగులతో కూడిన దేవస్థానాన్ని




నిర్మించారు. శ్రీశ్రీగురూజీ హుమేష్ స్వామి వారి చేతుల మీదుగా భక్తులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు.అలాగే భక్తులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామిని దగర్శించుకోవడం ఆనందంగా ఉంది,కోరుకున్న కోరికలు తీర్చడమే కాదు స్వామి దర్శనంతో అంతా మంచి జరుగుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఈ నెల 22హనుమాన్ జయంతి,23న నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట ఉందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.స్వామి వారి సేవలో గురూజీ హుమేష్ స్వామితో పాటు తెరాల అమర్,సుంకరి శ్రీనివాస్,శివ క్రిష్ణ,సంతోష్, చిట్టంపెల్లి రాజు,స్వామి,లీట్టు బాల స్వామి,మార్కెట్ సాయి స్వామి,మారుతీ, వంశీ, బొట్టు స్వామి, చుక్క రాజు స్వామి, ప్రవీణ్, వేణు స్వామి, గణేష్ స్వామి, డబల్ స్వామి,అజిత్, రమేష్, రాహుల్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సోదరుభావంతో నడుచుకోవాలి

## సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టె పోస్టులు పెట్టొద్దు

### ఎస్ ఐ రాజు



రామడుగు,జనం రిపోర్టర్ :రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున శాంతి సమావేశము నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్సై రాజు మాట్లాడుతూ..భారత్ పాకిస్తాన్ ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ఉద్రిక్తలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఆవాంచనియా సంఘటనలు జరగకుండా ప్రజలందరూ కులాలకు మతాలకు అతీతంగా సోదరుభావంతో నడుచుకోవాలని,సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని,ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే ప్రసంగాలు,సోషల్ మీడియా పోస్టులు చేసుకోవద్దని,మతాలను ఉద్దేశించి కించపరిచే విదంగా ఎవరు కూడా వ్యవహరి%శీ%చకుడదని, నిబంధనలు ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో ట్రైనీ ఎస్సై సతీష్,శాంతి సమావేశ సభ్యులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బర్ధన్ లేక తడిసిన ధాన్యం

## తడిసిన ధాన్యాన్ని

## ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి రైతుల ఆవేదన



హసన్ పర్తి మండలం మే10 జనం రిపోర్టర్ :హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సూదన్ పల్లి గ్రామం లో ఐకేపీ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలనిరైతులు డిమాండ్ చేసారు.రైతులు మాట్లాడుతూ ఇక్కడ రైతులు చాలా రోజుల నుండి ధాన్యాన్ని ఎండబోసి కుప్పలుగా ఉంచారని అన్నారు.వడ్లు నింపడానికి సంచులు కొరత వల్ల ఎక్కడ ధాన్యం అక్కడే కుప్పలుగా ఉందని ఆవేదనవ్యక్తం చేశారు.దీంతో శనివారం భారీగా కురిసిన గాలివానకు కుప్పలుగా ఉన్న ధాన్యం మొత్తం తడిచాయని, కుప్పలుగా వున్నా ధాన్యం కుంటాలుగా మారాయి అని రైతులు తెలిపారు.ఈ సందర్భంగా ఇక్కడి రైతులు చాలా రోజుల నుండి సంచుల కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు వెంటనే సంచుల కొరత లేకుండా చూసి ఇక్కడ ధాన్యాన్ని లోడ్ చేసి త్వరగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యం వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం. సిఐ వీరనాయక్.




పొన్నూరు మే 10. జనం రిపోర్టర్: అర్బన్ ప్రాంతంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని పొన్నూరు అర్బన్ సీఐ వీరనాయక్ హెచ్చరించారు. శనివారం పొన్నూరు అర్బన్ స్టేషన్ లో ఎస్సై శ్రీహరి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. పొన్నూరు పట్టణంలో పేకాట , మట్కా జట్కా అక్రమ రేషన్ తరలింపు, మద్యం సేవించి విచ్చలవిడిగా రోడ్లపై ద్విచక్ర వాహనాలు పై తిరుగుతూ అల్లర్లు చేసే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొన్నూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాదాచారులు,వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వ్యాపారులకు కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. పట్టణ కూడళ్లలో విచ్చలవిడిగా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రూపు తగాదాలు అల్లర్లకు పాల్పడిన వ్యక్తులతో పాటు రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణ కలిగించేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఆయన కోరారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న అనిల్ రెడ్డి ని పరామర్శించిన.ఎమ్మెల్యే



హసన్ పర్తి మండలం మే 10 జనం రిపోర్టర్:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు అనిల్ రెడ్డి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి,పాక్స్ ఛైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గొర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## మే 20న దేశవ్యాప్త సమ్మె

## సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



హసన్ పర్తి మండలం మే 10 జనం రిపోర్టర్ :హసన్ పర్తి:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నాయకులు గబ్బెట సతీష్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని,100 సంవత్సరాల చరిత్ర ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటీ స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారని అన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నరని, సామాజిక భద్రత నుండి తప్పుకొని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందనీ, స్కీం వర్కర్స్ లో కార్మికులుగా గుర్తించాలనీ,నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పనికి ఆహార పథకాన్ని 200 రోజుల పని దినాలు రూ.600 ఇవ్వాలని అన్నారు. మే 20న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కన్వీనర్ పుల్లా అశోక్, నాయకులు జనగాని శ్రీనివాస్, ఉడుత శ్రీవాణి,మాలోతు లలిత,మండల శ్యామ్,తుమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

## రోగాలు లేని సమాజం ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యం............ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో,ఏలేశ్వరం పట్టణ టిడిపి అధ్యక్షులు మూది నారాయణస్వామి బీ



ఏలేశ్వరం, మే 10, జనం రిపోర్టర్,:ప్రత్తిపాడు నియోజకవర్గంలో, ఏలేశ్వరం నగర పంచాయతీలో స్థానిక పైడి మల్లమ్మ తల్లి గుడి వీధిలో, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 14వ వార్డు కౌన్సిలర్, ఏలేశ్వరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూది నారాయణస్వామి మాట్లాడుతూ, ఒకప్పుడు వ్యవసాయాన్ని ప్రకృతి సిద్ధంగా అనగా, పంటలను ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా, గేదపెంట, ఆవు పెంట, మేకల మరియు గొర్రెల పెంటలతో పంటలను పండించే వారని, అప్పటి సమాజంలో ఎటువంటి రోగాలు ఉండేవి కావని,కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల రీత్యా వ్యవసాయానికి రసాయనాలు, పురుగు మందులు ఉపయోగించడం వలన ఆరోగ్యకరమైన కూరగాయలు గాని, పండ్లు గాని, ధాన్యం గాని ప్రజలకు అందటం లేదని, అందువలననే సమాజంలో రోగాలు పెరిగిపోతున్నాయని,రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన, మంచి ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని, ప్రజలు ఇవి తినటం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి తో పాటు, సాదే తమ్మారావు, సామంతుల గోపాలకృష్ణ, అలమండ పెద్ద చలమయ్య, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# ఎట్టకేలకు స్వేచ్ఛా వాణిజ్యం

## (విశ్లేషణ)

భారత్–బ్రిటన్‌ల మధ్య ప్రస్తుత వాణిజ్యాన్ని అనేక రెట్లు పెంచగలదని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాలూ గురువారం ఒక అంగీకారానికి రావటం ద్వైపాక్షిక వాణిజ్యంలో కీలక మలుపు. త్వరలో న్యూఢిల్లీలో రెండు దేశాల ప్రధానులూ సమావేశమై లాంఛనంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటారు. వివిధ అంశాలపై ఇద్దరి దృక్పథాలూ వేర్వేరు కావటం, ఇద్దరూ పట్టువిడుపులు ప్రదర్శించకపోవటం తదితర కారణాల వల్ల ఒప్పందంపై మూడేళ్లుగా ఎడతెగని చర్చలు సాగాయి. వాస్తవానికి ఇరు దేశాల వాణిజ్యమూ 2004 నుంచి ఊపందుకుంది. ముఖ్యంగా ఔషధాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలూ, సర్వీసు రంగాల్లో మన దేశం నుంచి బ్రిటన్‌కెళ్లే ఎగు మతుల పరిమాణం బాగా పెరిగింది. అదే సమయంలో బ్రిటన్‌నుంచి మన దిగుమతులు కూడా చెప్పుకోదగ్గ స్థాయికి విస్తరించాయి. నిరుటి గణాంకాల ప్రకారం బ్రిటన్ మన నుంచి 3,300 కోట్ల డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, బ్రిటన్‌కు మన ఎగుమతులు 2,300 కోట్ల డాలర్ల వరకూ వున్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవటానికీ, సరుకుల నాణ్యతను పెంచటా నికీ ఈ ఒప్పందం మార్గ నిర్దేశం చేయబోతోంది. ఒప్పందం అమల్లోకి రాగానే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 12,000 కోట్ల డాలర్లకు చేరుతుందని ఇరు దేశాలూ అంచనా వేస్తున్నాయి.యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ కష్టాలు పడు తున్న బ్రిటన్‌ను గోరుచుట్టుపై రోకటి పోటులా కరోనా మహమ్మారి కాటేసింది. దాంతో అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈయూ సభ్యదేశంగా ఆ ప్రాంత దేశాలకు ఎలాంటి అవరోధాలూ లేకుండా సాగిపోయిన ఎగుమతులు ఇప్పుడు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈయూ నుంచి వెలుపలకు రావటంవల్ల 2022 మధ్యకల్లా ఉత్పాదకత 5.5 శాతం మేర తగ్గింది.ఇక అప్పటి నుంచీ వాణిజ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి గల అవకాశాల అన్వేషణ ఎక్కువైంది. ముఖ్యంగా చురుకైన ఆర్థిక వ్యవస్థలతో ఒప్పందాలు కుదిరితే పరిస్థితి మెరుగవుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2028 నాటికి మూడో స్థానానికి ఎగబాకవచ్చన్న అంచనాలున్నాయి.అయితే కుదరబోయే ఈ ఒప్పందంపై రెండు దేశాల్లోనూ సహజంగానే విమర్శలున్నాయి. బ్రిటన్ కార్మికవర్గ ప్రయోజనాలను ప్రభుత్వం భారత్‌కు తాకట్టు పెట్టిందని అక్కడి విపక్షాల ఆరో పణ. ముఖ్యంగా స్వల్పకాలిక వీసాలపై బ్రిటన్ వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యా లకూ జాతీయ బీమా సంస్థ ఎన్‌ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్లపాటు మినహాయింపు ఇవ్వ టాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రాయితీ వల్ల బ్రిటన్ ఖజానా ఏటా పది లక్షల పౌండ్ల ఆదాయం నష్ట పోతుందనీ, ఈ వెసులుబాటు వినియోగించుకోవటానికి కంపెనీలు భారతీయ కార్మికులకు అధికంగా అవకాశాలిస్తాయనీ, దాంతో ఇక్కడివారి ఉపాధి దెబ్బతింటుందనీ వారి వాదన. ఇది కేవలం తాత్కాలిక ఉద్యోగాలకే వర్తిస్తుందని, బయటివారికి శాశ్వత ఉద్యోగాలిచ్చే అవకాశం ఉండబోదని ప్రభుత్వ జవాబు. ఇప్పటికే అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా 50 దేశాలకు ఇదే తరహా వెసులు బాట్లు ఇస్తుండగా భారత్‌తో కుదిరే ఒప్పందం వల్లే ఏదో జరిగిపోతుందని ఎలా అంటారని ప్రశ్నిస్తోంది. నిజానికి భారత్‌కు ఎన్‌ఐసీ వెసులుబాటు ఇవ్వకూడదని బ్రిటన్ భావించటం వల్లే ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మన దేశంలో సైతం ఈ మాదిరి ఒప్పందాలపై వ్యతిరేకత వుంది. ఎఫ్‌టీఏల వల్ల మన ఎగుమతులకన్నా అటునుంచి దిగుమతులు పెరుగుతాయనీ, అవి స్థానిక ఉత్పత్తులను దెబ్బతీస్తాయనీ విమర్శకుల వాదన. పర్యవసానంగా ఏర్పడే వాణిజ్యలోటు దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారి విమర్శ. అలాగే ఈ ఎఫ్‌టీఏల వల్ల ఔషధ పేటెంట్లు, డేటా వినియోగం వంటి అంశాల్లో దేశీయ పరిశ్రమలకు అన్యాయం జరుగుతుందన్న ఆరోపణ మొదటి నుంచీ వుంది. ముఖ్యంగా జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతిని సాధారణ జనం నష్టపోతారన్న విమర్శ. అక్కడి ఉత్పత్తులతో పోటీపడటం మనవాళ్లకు కష్టమవుతుందన్న వాదన సరేసరి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల నష్టాలున్నట్టే లాభాలూ వుంటాయి. ఉదాహరణకు మన జౌళి ఉత్పత్తులు, దుస్తులపై బ్రిటన్‌లో ఇంతవరకూ 12 శాతం సుంకాలుండేవి. ఒప్పందం అమల్లోకొస్తే ఆ బెడద వుండదు. బ్రిటన్ మార్కెట్లలో మనతో పోటీపడే చైనాకు ఇది సమస్యాత్మకం. మన దుస్తులపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరిస్తున్న వర్తమానంలో ఇది మనకు కలిసొచ్చే అంశం. బ్రిటన్‌కు దుస్తులు, తెరలు, దుప్పట్లు వగైరాల ఎగుమతులు కనీసం 4 శాతం వరకూ పెరు గుతాయని అంచనా. అదే సమయంలో బ్రిటన్ కార్లు, విస్కీ, వైద్య ఉపకరణాలు వగైరాలు చవగ్గా లభిస్తాయి. ఉదాహరణకు ఇప్పుడు రూ. 5,000 పలికే విస్కీ ధర రూ. 3,500కు పడిపోతుంది. రాగల పదేళ్లలో మరింత తగ్గుతుంది. ఇది ఇక్కడి మద్యం పరిశ్రమకు చేటు కలిగించేదే. కార్ల పరిశ్రమలకూ జరిగేది ఇదే. ప్రస్తుతం బ్రిటన్ తయారీ కార్లపై వంద శాతం సుంకాలు విధిస్తున్నారు. అవి కాస్తా పది శాతానికి పడిపోతాయి. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గిరాకీ పెరుగుతుందని వాణిజ్య నిపుణుల భావన. లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాలు ఎగుమతులు విస్తరిస్తే మరింతగా ఎదుగుతాయని వారంటున్నారు. ఐటీ రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. ఏటా బ్రిటన్ ఐటీ సంస్థల్లో కనీసం 60,000 మంది నిపుణులకు అవకాశాలు లభిస్తా యని చెబుతున్నారు. అయితే లాభనష్టాలేమిటో ఒప్పందంపై సంతకాలయ్యాకే తెలుస్తుంది.

# సరిహద్దు రాష్ట్రాల్లో "హై అలర్ట్".. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని కేంద్రం సూచన!



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య మొదలైన ఉద్రిక్త పరిస్థితులు, ఆపరేషన్ సిందూర్' తర్వాత మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఈ పరిస్థితులు రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసిన సుమారు 100 మంది వరకు ఉగ్రవాదులను అంతం చేసింది. దీంతో భారత్‌పై పాక్ కూడా ప్రతికార దాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో 15 సైనిక స్థావరాలపై పాక్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఇక తాజాగా జమ్మూ ఎయిర్‌పోర్ట్‌పై పాకిస్తాన్ డ్రోన్లతో దాడికి దిగింది. అప్పటికే సిద్ధంగా భారత సైన్యం ప్రత్యర్థి డ్రోన్లు, రాకెట్లను సమర్థవంతంగా అడ్డుకొని కూల్చివేసింది. ఈ నేపథ్యంలో జమ్ము నగరం మొత్తం విద్యుత్ అంతరాయం కలిగింది. శత్రు సేనల నుంచి వస్తున్న డ్రోన్లను ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో భారత సైన్యం కూల్చివేసింది. కొన్ని రాకెట్లను కూడా కూల్చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్–పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. గుజరాత్ సముద్ర తీరం వెంబడి భద్రత అప్రమత్తం చేసింది. ఢిల్లీ, హర్యానా, బెంగాల్‌లో రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేసింది. పోలీసులు, పాలనాధికారుల, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సెలవులు రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడం కుదరదని ప్రబుత్వం స్పష్టం చేసింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే సిద్ధంగా ఉండాలని ఉద్యోగస్తులకు అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి. స్కూళ్లను కాలేజీలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీగా భద్రత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హమీపుర్, ఉనా, బిలాస్‌పుర్ భద్రతను పెంచింది. వీటితో పాటు సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల దగ్గర తనిఖీలను ముమ్మరం చేసింది. దేశంలో యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరికలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు చేయొద్దని, అనవసరంగా బయటకు రావొద్దని సూచనలు జారీ చేసింది. పాక్ సరిహద్దుల్లో కీలక ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో పూర్తిగా యుద్ధవాతావరణం నెలకొంది. ముఖ్యంగా జమ్ము, రాజోరీ, ఉధంపూర్, శ్రీనగర్ ప్రాంతాలను చీకట్లు కమ్ముకున్నాయి. జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ వేసిన మిసైల్స్‌ను భారత సైన్యం ఆకాశంలోనే పేల్చేసింది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో బోర్డర్‌కు దగ్గరగా ఉన్న జిల్లాల్లో కఠినమైన భద్రతా చర్యలు చేపట్టింది. ప్రత్యేక నిఘా, బ్లాకౌట్‌లు అమలు చేస్తోంది. ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజిల్కా, అమృత్‌సర్, గుర్దాస్‌పూర్ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

## భారత్ ఆర్మీలో సుదర్శన చక్రం ఎస్-400, ఈ రక్షణ వ్యవస్థ గురించి పూర్తి వివరాలు ఇవే !



: ఉగ్రమూకల భరతపట్టిన భారత్పై పాకిస్థాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్కు అలావాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్పై కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్థాన్ భారత్లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్ను దొంగ దెబ్బ తీసేందుకు అర్ధరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందన గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్టే చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ఎస్–400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న, రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్థాన్కు భయాన్ని పరిచయం చేసింది. పాకిస్తాన్లోని నాలుగు, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు దాడులు చేసిన సంగతి తెలిసిందే. అందుకే భారతదేశంపై పాకిస్తాన్ సైనిక చర్యకు విఫలయత్నం చేసింది. ఆ దాడులను అడ్డుకోవడానికి భారత్ ఉపయోగించే ఎస్–400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైంది. అత్యంత ప్రాణాంతకమైన ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు లేదా ఎస్ఎయం లలో అడ్డుకునే శక్తి దీనికి ఉంది. ఎస్–400 క్షిపణి రక్షణ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన దీర్ఘ–శ్రేణి వాయు రక్షణ వ్యవస్థల్లో ఒకటి. 2014లో ఎస్–400 క్షిపణి వ్యవస్థను మొదటి చైనా కొనుగోలు చేసింది. ఎస్–400 లో మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానం, క్రూయిజ్ క్షిపణులు, వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగలదు. అటాక్ చేయగలదు.ఎస్–400 సుదూర శ్రేణి సామర్థ్యాల కారణంగా న్యాటో సభ్యులు దీనిని ఒక పెద్ద ముప్పుగా చెబుతారు. ఎస్–400 దాదాపు అన్ని రకాల ఆధునిక యుద్ధ విమానాలను ఎదుర్కొంటుంది. దీని రాడార్ 600 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను ట్రాక్ చేస్తుంది. అక్టోబర్ 2018లో భారతదేశం ఎస్–400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థల ఐదు యూనిట్లు కొనుగోలు రష్యాతో ఒప్పందం చేసుకుంది. దీని ఖరీదు %5 బిలియన్లు.

# పాకిస్థాన్‌కు ఆర్థిక సంకెళ్లు?

ఢిల్లీ: పాకిస్తాన్ బెయిల్ ఔట్ ప్యాకేజీపై అంతర్జాతీయ ద్రవ్య నిధి బోర్డు ఆలోచనలో పడింది.. 1.3 బిలియన్ డాలర్ల అప్పు ఇవ్వాలా ? వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకోనుంది. కాసేపట్లో ఐఎంఎఫ్ సమావేశం కానుంది. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ అప్పు ఇవొద్దని భారత్ కోరుతోంది. పాకిస్థాన్‌కు ఎట్టి పరిస్థితుల్లో బెయిల్ అవుట్ ప్యాకేజ్ నిధులు విడుదల చేయవద్దని భారత డిమాండ్ చేస్తోంది. పాకిస్థాన్‌కు నిధులు విడుదల చేస్తే అవి ఉగ్రవాదులకు చేరుతాయని భారత్ స్పష్టం చేసింది. ఉగ్ర స్థావరాలను ఏర్పాటు చేసి భారత్‌పైకి ఎగదోస్తున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకి చేయడమనే లక్ష్యంగా ఇండియా పావులు కదుపుతోంది. మరో వైపు, పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి తీసుకున్న నిధులను దారి మళ్లిస్తున్నట్టు తగిన ఆధారాలను కూడా భారత్ సమర్పించిన సంగతి తెలిసిందే. కాగా, ఆపరేషన్ సిందూర్ దాడిలో హతమైన ఉగ్రవాదులకు పాకిస్థాన్ సైన్యం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించటంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి పనులు ఆ దేశానికి అలవాటుగా మారాయని మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై గురువారం ఢిల్లీలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. పాక్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాది నాయకత్వంలో ఆ దేశ సైన్యం, పోలీసులు ఉగ్రవాదుల మృతదేహాలకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫొటోలను ప్రదర్శించారు. ఇలాంటి చర్యలతో పాకిస్తాన్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. భారత్ దాడుల్లో సాధారణ పౌరులు మరణించారన్న పాకిస్తాన్ ప్రకటనను ఖండించారు. 'దాడుల్లో నిజంగా సామాన్య పౌరులే మరణిస్తే.. మరి ఈ ఫొటోలో ఉన్నదేమిటి? సామాన్యుల మృతదేహాలను శవపేటికల్లో పెట్టి.. వాటిపై పాకిస్తాన్ జాతీయ జెండాలు కప్పి, అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారా?'అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. తమ దాడుల్లో చనిపోయినవాళ్లంతా ఉగ్రవాదులేనని స్పష్టంచేశారు. 'ఉగ్రవాదంతో




మలినమైన చేతులను కడుక్కొనేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్‌లో ఉగ్రవాదులే లేరని ఆ దేశ సమాచార శాఖ మంత్రి ఓ టీవీ చర్చలో ప్రకటించారు. కానీ, ఆ చర్చలోనే ఆయన తన ప్రకటనకు గట్టి సవాలు ఎదుర్కొన్నారు. ఉగ్రవాదానికి పాకిస్తానే కేంద్ర స్థానమని అనేక సందర్భాల్లో నిరూపణ అయ్యింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు భారత్‌తోపాటు అనేక దేశాల వద్ద ఉన్నాయి'అని మిస్రీ పేర్కొన్నారు.

# గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై భారత్ చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లు ఇవే!

జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతూనే ఉంది. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధి చెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గామ్‌లోనూ అమాయకులైన పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై మనం చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిద్దాం..

1. ఆపరేషన్ రిడిల్ (1965 ఇండో–పాక్ యుద్ధం)

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో 1965లో ఆపరేషన్ జిబ్రాల్టర్ అండ్ గ్రాండ్ స్లామ్ అనే కోడ్‌తో పాకిస్తాన్ ప్రారంభించిన దాడికి భారత సైన్యం ప్రతిస్పందనగా ఆపరేషన్ రిడిల్ చేపట్టింది. పాకిస్తాన్ నియంత్రణ రేఖ (%ూూజ%)ని ఉల్లంఘించి జమ్ము కశ్మీర్‌లోకి ప్రవేశించడంతో, భారతదేశం సెప్టెంబర్ 6, 1965న పాకిస్తాన్‌లోని లాహోర్‌తో పాటు కసూర్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ పాకిస్తాన్ సైన్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

2. ఆపరేషన్ అబ్లేజ్ (1965 ఇండో–పాక్ యుద్ధం)

ఆపరేషన్ అబ్లేజ్ కూడా 1965 ఇండో–పాక్ యుద్ధం సందర్భంలోనే జరిగింది. పశ్చిమ సరిహద్దులో రక్షణాత్మక వ్యూహంగా ప్రారంభించిన ఆపరేషన్ అబ్లేజ్, భారతదేశం–పాకిస్తాన్ సరిహద్దులో, ముఖ్యంగా రాన్ ఆఫ్ కచ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఘర్షణల తర్వాత ఏప్రిల్ 1965లో భారత సైన్యం ముందస్తు సమీకరణ ప్రణాళిక చేపట్టింది. ఇది వెంటనే ప్రత్యక్ష యుద్ధానికి దారితీయకపోయినా, భారతదేశ సంసిద్ధతను ప్రదర్శించింది. 1965 ఆగస్టులో పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమయ్యే ముందు ఈ ఆపరేషన్ సైనిక సంసిద్ధతను పెంచడానికి వేదిక అయింది. ఆపరేషన్ రిడిల్, ఆపరేషన్ అబ్లేజ్ ఈ రెండు ఆపరేషన్లు పాకిస్తాన్‌ను సమర్థవంతంగా వెనక్కి నెట్టడంతో పాటు సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం వహించిన తాష్కెంట్ ఒప్పందానికి దారితీశాయి.

3. ఆపరేషన్ కాక్టస్ లిల్లీ (1971 ఇండో–పాక్ యుద్ధం)

ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ఈ ఆపరేషన్‌ని ది మేఘనా హెలి బ్రిడ్జి లేదా ది క్రాసింగ్ ఆఫ్ ది మేఘనా అని కూడా పిలుస్తారు. ఇది డిసెంబర్ 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో నిర్వహించిన వైమానిక దాడి ఆపరేషన్. మేఘనా నదిని దాటడానికి, అషుగంజ్ భైరబ్ బజార్ దగ్గర పాకిస్తాన్ బలమైన కోటను దాటుకుని ఢాకాకు చేరుకోవడానికి భారత సైన్యం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ కాక్టస్ లిల్లీ నిర్వహించాయి.



4. ఆపరేషన్స్ ట్రైడెంట్ %ం% పైథాన్

ఆపరేషన్స్ ట్రైడెంట్ %ం% పైథాన్ ఈ రెండు ఆపరేషన్స్ 1971 ఇండో–పాక్ యుద్ధంలో పాకిస్తాన్ ఓడరేవు నగరం కరాచీపై భారత నావికాదళం ప్రారంభించిన దాడి కార్యకలాపాలు. తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా రంగంలోకి దిగిన భారత్ నౌకాదళం క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

6. ఆపరేషన్ మేఘదూత్ (సియాచిన్ సంఘర్షణ)

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘ్‌దూత్'ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిట్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

7. ఆపరేషన్ విజయ్ (1999 కార్గిల్ వివాదం)

జమ్ము కశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్ సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

8. ఆపరేషన్ సఫేద్ సాగర్ (1999 కార్గిల్ వివాదం)

ఆపరేషన్ సఫేద్ సాగర్ అనేది 1999 కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం పాత్రకు కోడ్‌నేమ్. నియంత్రణ రేఖ వెంబడి కార్గిల్ సెక్టార్‌లోని భారత స్థానాల నుండి పాకిస్తాన్ దళాలను తరిమికొట్టడానికి ఈ ఆపరేషన్‌లో వరుస వైమానిక దాడులు నిర్వహించారు. 1971 ఇండో–పాకిస్తాన్ యుద్ధం తర్వాత ఈ ప్రాంతంలో వైమానిక శక్తిని పెద్ద ఎత్తున ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఫలితంగా కార్గిల్‌లో అన్ని వ్యూహాత్మక స్థావరాలను భారతదేశం విజయవంతంగా తిరిగి పొందింది.

5. అనామక ఆపరేషన్ (2016 సర్జికల్ స్ట్రైక్స్)

2016 సెప్టెంబర్‌లో జమ్ము కశ్మీర్ ఉరిలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

9. ఆపరేషన్ బందర్ (2019 బాలాకోట్ వైమానిక దాడులు)

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

10. ఆపరేషన్ సింధూర్ (2025 పహల్గామ్ దాడికి ప్రతీకారం)

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు. కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ముష్కరులను భారత సైన్యం మట్టుపెట్టింది.

## త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోడి భేటీ



న్యూఢిల్లీ : పాకిస్తాన్ తో ఉద్రిక్తతలు నేపథ్యంలో మరోసారి శనివారం ప్రధాని నరేంద్ర మోడి హైలెవల్ డిఫెన్స్ మీటింగ్ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ మాజీ చీఫ్ లతో) అయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్ నాథ్, ఎన్ఎస్ఏ దోవల్ హాజరయ్యారు. త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని చర్చ కొనసాగుతోంది. శుక్రవారం ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి పాల్గొన్నారు. సరిహద్దు లో నెలకొన్న తాజా పరిస్థితి, పాక్ విషయంలో చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అంతకుముందు త్రివిధ దళాల మాజీ అధిపతులు, ఆర్మీ, నేవీ, వాయుసేన టాప్ రిటైర్డ్ ఆఫీసర్లతోనూ మోడి భేటీ అయ్యారు. సైన్యంలో వారికి ఉన్న అపార అనుభవం ఆధారంగా తాజా పరిస్థితిని ఎదుర్కోవడంపై వారి సూచనలు, సలహాలను ప్రధాని తీసుకున్నారు.

## మిస్ వరల్డ్ పోటీలు వాయిదా వేయలేం : ఎంపీ చామల




మిస్ వరల్డ్ కాంపిటీషన్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన కామెంట్స్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈమేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతీ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయంలో ఉన్నాం కదా అని ఏదో ఒకటి మాట్లాడాలి అన్న ఆలోచన ఆమోదమన్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లను పోస్ట్ ఫోన్ చేయడం లేదా రద్దు చేయడం లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వానికి చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని.. తెలంగాణ రాష్ట్రం నేడు చాలా సేపెస్ట్ ప్లేస్ అని తెలంగాణలో పెట్టుబడులు పెట్టవచ్చని తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్లు ప్రపంచ వ్యాప్తంగా చూసే ఈవెంట్లను చేయవచ్చని తెలిపారు. ఒక 4, 5 నెలల క్రితం ఈ ప్లేస్ తెలంగాణను సెలెక్ట్ చేశారని తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టుకున్నారని అన్నారు.

## ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది



పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు.

## శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాక్ దాడులు చేస్తోంది: సోఫియా ఖురేషి



ఢిల్లీ: శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాకిస్థాన్ దాడులు చేస్తోందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాక్-భారత్ సరిహద్దుల కాల్పుల మోత మోగుతుండడంతో ఆమె మీడియాతో మాట్లాడారు. పాక్ ఆర్మీ నిరంతరంగా పశ్చిమ సరిహద్దుల్లో దాడులు చేస్తోందని, పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్‌లాంచర్లను ధ్వంసం చేశామని, పాకిస్థాన్ డ్రోన్లు, లాంగ్‌రేంజ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో దాడులు చేస్తోందని కల్నల్ వివరించారు. భారత్‌లోని 26 ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడి చేసిందని, అర్ధరాత్రి 1.40 గంటల తరువాత పాకిస్థాన్ దాడులు తీవ్రతరం చేసిందని, శ్రీనగర్, ఉధంపూర్, బటిండా, భుజ్‌లో దాడులకు పాల్పడుతోందని సోఫియా ఖురేషి పేర్కొన్నారు. పలుచోట్ల పాఠశాలలు, వాయుసేన ఆస్పత్రులపై కూడా దాడులు చేస్తోందని, శ్రీనగర్ నుంచి నలియా వరకు పాక్ భారీ దాడులకు పాల్పడుతోందని, భుజ్, బటిండాలోని ఎయిర్‌స్టేషన్లపై పాక్ దాడి చేసిందని, పంజాబ్‌లోని ఎయిర్‌బేస్‌లను పాక్ లక్ష్యంగా చేసుకుందని, పాక్ ప్రయోగించిన డ్రోన్లు టర్కీకి చెందినవిగా గుర్తించామన్నారు.

## ఎపిలో కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నాం



అమరావతి: 'కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్' కలను ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చేందుకు కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..విజయవాడ నుంచి బెంగళూరుకు జూన్ 2 నుంచి ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమానాలు నడుస్తాయని, దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం నుంచి బెంగళూరుకు సులువుగా చేరుకోవచ్చునని, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. విమాన సర్వీసులు జూన్ 13 నుండి ప్రారంభమవుతాయని.. ఈ విమానాలు వారానికి నాలుగురోజులు నడుస్తాయని అన్నారు. యూఎఈ, ఇతర దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సముచిత నిర్ణయాలు



స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగి నవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ,సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ చైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశా బ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017-2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్థాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14-15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

# పండ్లు వృథాగా పోకుండా.. ఆస్మోటిక్ డీ హైడ్రేషన్ బెస్ట్

## ఆస్మోటిక్ డీ హైడ్రేషన్ బెస్ట్

బొప్పాయి, జామ, ఉసిరి వంటి పండ్లకు మార్కెట్ డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు తెగనమ్ముకోకుండా లేదా వృథాగా పారేయకుండా వాటిని ఎండ బెట్టి నిల్వ ఉండే వివిధ ఉత్పత్తులుగా మార్చితే రైతులకు మంచి అదనపు ఆదాయం చేకూరుతుంది. ఎండబెట్టే క్రమంలో ఆస్మోటిక్ డీహైడ్రేషన్ ప్రక్రియ మేలైనదని, తద్వారా అనేక విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసు కోవచ్చని బెంగళూరులోని భారతీయ ఉద్యాన పంటల పరిశోధనా స్థానం (ఐఐహెచ్ఆర్) చెబుతోంది.



### బొప్పాయి ఫ్రూట్ బార్ తయారీ విధానం

బొప్పాయి మన దేశంలో ఒక ముఖ్యమైన పంట. అద్భుతమైన వాసన, రుచి, విటమిన్ ఎ, సిలకు ఇది పెట్టింది పేరు. బొప్పాయికి మార్కెట్‌లో గిరాకీ లేనప్పుడు దూర ప్రాంతాలకు ఖర్చులు భరించి రవాణా చేయటం కష్టం. అందువల్ల కోత అనంతర నష్టం బొప్పాయిలో చాలా ఎక్కువ. కొన్నిసార్లు చిన్న కాయలు లేదా బాగా పెద్ద కాయలను మార్కెట్‌లో అమ్మటం కష్టమవుతుంది. అటువంటప్పుడు రైతులు బొప్పాయి ఫ్రూట్ బార్ (బొప్పాయి తాండ్ర)ను తయారు చేసి అమ్ముకోవచ్చు. ఫ్రూట్ బార్‌లు పోషకవంతమైనవి. చూపులకు నచ్చుతాయి. రుచిగా ఉంటాయి. రవాణా చేయటం సులభం. ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. అయితే, బొప్పాయి గుజ్జుతో తాండ్రను తయారు చేయటం మామిడి అంత తేలిక కాదు. దీన్ని తయారు చేసే క్రమంలో పగుళ్లు వస్తాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఐఐహెచ్ఆర్ శాస్త్రవేత్తలు ఒక ప్రాసెస్‌ను కనిపెట్టారు. నీటి శాతం తగ్గించి, తాండ్రగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుంది. బొప్పాయి ఫ్రూట్ బార్ చక్కటి తాజా పండు మాదిరిగానే వాసన వస్తుంది. రూపం, రుచి కూడా బాగుంటాయి. దీన్ని చిరుతిండిగా తినొచ్చు. పిల్లలకు, పర్వతారోహకులకు, రక్షణ సిబ్బంది, సైనికులకు ఇది ఉపయోగకరం. ఈ డీహైడ్రేటెడ్ ప్రొడక్ట్‌ను చిన్న, సన్నకారు పరిశ్రమలతో పాటు మధ్యతరహా పరిశ్రమల్లోనూ తయారు చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా ప్రాసెసింగ్ యూనిట్లకు ఉపయోగపడేలా ఈ సాంకేతికతను రూపొందించినట్లు ఐఐహెచ్ఆర్ పేర్కొంది. కిలో ఫ్రూట్ బార్ తయారు చేయడానికి 7-8 కిలోల బొ?ప్పాయి కాయలు అవసర మవుతాయి. ఇది సాధారణ పరిస్థితుల్లో ఆరు నెలలు నిల్వ ఉంటుంది.

### జామ ముక్కల వొరుగుల తయారీ టెక్నాలజీ

జామ పండ్లలో గుజ్జు ఎక్కువ నీటితో కూడి తియ్యగా ఉంటుంది కాబట్టి తాజా పండ్లు తినటమే బాగుంటుంది. జామ పండు చక్కటి సువానతో పాటు విటమిన్ సిని కలిగి ఉంటుంది. అయితే, పండు చాలా త్వరగా పాడైపోతుంది. కాబట్టి, ప్రాసెస్ చేస్తే మంచి లాభదాయకం. జెల్లీ, జ్యూస్, ఫ్రూట్ బార్ వంటి ఉత్పత్తులను జామపండుతో తయారు చేయటం మనకు తెలుసు. అయితే, ఆస్మోటిక్ డైహైడ్రేసన్ పద్ధతిలో తొలుత నీటి శాతాన్ని తగ్గిస్తే.. పూర్థిస్థాయి ప్రాసెసింగ్, ఎయిర్ డ్రయ్యింగ్ చప్పున పూర్తవుతుంది. ఈ సాంకేతికత ద్వారా తెలుపు, గులాబీ రంగు గుజ్జు ఉండే జామ పండ్ల ముక్కలను డీకైహె డ్రేట్ చెయ్యొచ్చు. ఆస్మో-ఎయిర్ డ్రైడ్ ఫ్రూట్స్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియ చాలా వినూత్నమైన పద్ధతి. జామ ముక్కలకు తొలుత పంచదార ?కం కలపటం ఆస్మోటిక్ డీకైహె డ్రేషన్‌లో తొలి దశ. ఆ తర్వాత పాక్షికంగా నీరు తగ్గిన ముక్కలను హాట్ ఎయిర్ డ్రయ్యర్ ద్వారా తేమ శాతాన్ని 15% కన్నా తక్కువ తేమ ఉండేలా తయారు చేయాలి. ఇలా తయారైన జామ ఎండు ముక్కలను చిరుతిండిగా తినొచ్చు. లేదా ఇతర డ్రైఫ్రూట్స్‌తో కలిపి తినొచ్చు. దీన్ని ఐస్‌క్రీమ్ పరిశ్రమలో, ఫ్రూట్ సలాడ్లలో, ఖీర్‌లో, కేకులు, బేకరీ ఉత్పత్తుల్లో ఉపయోగించవచ్చు. పిల్లలకు, బరువైన వస్తువులు తీసుకెళ్లలేని పర్వతారోహకులకు, సైనికులకు ఎక్కువ ఉపయోగకరం. ఈ ప్రాసెస్ చాలా సులభం. పెద్ద యంత్ర పరికరాలేమీ అక్కర్లేదు. దీన్ని చిన్నసన్నకారు ప్రాసెసర్లు, మహిళా సంఘాలు, ఇతర స్వయం ఉపాధి పొందే వర్గాల వారు ఈ పద్ధతిని ఉపయోగించుకోవచ్చు. కిలో ఆస్మో-ఎయిర్ డ్రైడ్ జామ ఒరుగులు తయారు చేయటానికి 7-8 కిలోల జామ పండ్లు కావాలి. 6 నెలల నుంచి ఏడాది వరకు నిల్వ ఉంటాయి.

### సహజ రంగుతో కూడిన వుసిరి ఒరుగులు



ఔషధ గుణాల పుట్ట అయిన ఉసిరికి ప్రపంచవ్యాప్తంగా గిరాకీ ఉంటుంది. అస్కార్బిక్ ఆసిడ్ అధిక పాళ్లలో కలిగిఉండటంతో పాటు యాంటీబయోటిక్, లాక్జేటివ్‌గా పనిచేసే గుణాలు దీనికి ఉన్నాయి. కోకుమ్ / మాంగోస్టీన్‌లో పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి జీర్ణశక్తిని, ఆకలిని పెంచుతాయి. దీని రంగును ఉసిరి ఒరుగులకు పట్టిస్తే ఆకర్షణీయంగా ఉంటాయి. ఇటు ఉసిరి, అటు మాంగోస్టీన్‌లలో ఔషధ గుణాలు ఎక్కువే గానీ అవి త్వరగా పాడైపోతాయి. వీటిని నేరుగా పండ్లను తినటం కష్టం. ప్రాసెస్ చేయాల్సిందే. కోకుమ్ జ్యూస్‌ను తీసి వుసిరి తొనలకు కలిపితే.. వుసిరి ఒరుగులకు మంచి ఎరుపు రంగుతోపాటు సువాసన వస్తాయి. ఆస్మోటిక్ పద్ధతిలో ఎండబెట్టిన వుసిరి తక్కువ అసిడిక్‌గా ఉంటాయి. రుచి బాగుంటుంది. ఎర్రటి ఈ ఒరుగులను విడిగా చిరుతిండిగా తినొచ్చు లేదా ఇతర డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తినొచ్చు. పిల్లలకు, పర్వతారోహకులకు, సైనికులకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కోకుమ్ రంగు కలిపిన ఉత్పత్తులు మార్కెట్‌లో లేవు. చిన్న తరహా ప్రాసెసింగ్ సదుపాయాలున్న వారు వీటిని తయారు చేసుకోవచ్చు. ఆస్మోటిక్ పద్ధతిలో ఎండబెట్టిన ఉసిరి ఉత్పత్తులు తాజా పండ్ల మాదిరిగానే ఉంటాయి. 4-5 కిలోల ఉసిరి పండ్లు, 2 కిలోల కోకుమ్ పండ్లు కలిపి తయారు చేస్తే ఓస్మో-ఎయిర్ డ్రైడ్ స్లైసెస్ తయారవుతాయి. జాగ్రత్తగా నిల్వ చేస్తే ఒక ఏడాది పాటు నిల్వ ఉంటాయి.

# అవకాడో: పోషకాల పండు.. లాభాలు మెండు



విదేశీ పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా ఆలవాలంగా మారింది. ఇప్పటికే ఏజెన్సీ పాంతంలో స్ట్రాబెర్రీ, లిచీ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు మంచి ఫలితాలను ఇస్తుండగా తాజాగా ఈ కోవలోకి అవకాడో వచ్చి చేరింది. కాఫీ చెట్లకు నీడ కోసం పెంచుతున్న ఈ చెట్లు పోషక విలువలతో ఉన్న పళ్లను కూడా ఇస్తున్నాయి. గిరిజన ప్రాంతానికి మేలైన, అనువైన రకాలను గుర్తించడానికి చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు నిరంతరం ప్రయోగాలు చేస్తుంటారు. ఏజెన్సీలో లాభదాయకమైన పంటలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గతంలో యాపిల్, డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెర్రీ, లిచీ వంటి మొక్కలను ప్రభుత్వం సరాఫరా చేసింది. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో గిరిజన రైతులు వాటిని పండించి మంచి ఫలితాలను పొందుతున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి అవకాడో వచ్చి చేరింది. నిజానికి రెండు దశాబ్దాల క్రితమే కేంద్ర కాఫీ బోర్డు అధికారులు కాఫీ మొక్కలకు నీడ కోసమని అవకాడో మొక్కలను మండలంలో గొందిపాకలు పంచాయతీలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ మొక్కలపై రైతులకు అవగాహన లేకపోయినా కాఫీ చెట్లకు నీడనిస్తాయనే ఉద్దేశంతో పెంపకం సాగించారు. ఈ మొక్కలు పెరిగి క్రమేపీ పండ్ల దశకు చేరుకున్నాయి. అయితే ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో విలువ తెలియక వాటిని రైతులు వృథాగా వదిలేశారు. కొన్నేళ్ల క్రితం ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గ్రామానికి వచ్చి ఈ అవకాడో పండ్లను చూసి దాని విశిష్టత, ఆ పండ్లకు మార్కెట్‌లో ఉన్న విలువను రైతులకు వివరించారు. దాంతో రైతులు నాటి నుంచి మార్కెట్‌లో ఈ అవకాడో పండ్ల అమ్మకాన్ని ప్రారంభించారు. దాంతో వ్యాపారస్తులు సైతం గ్రామాలకు వచ్చి రైతుల నుంచి ఈ పండ్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో ఆరు దేశ, విదేశీ రకాలను దిగు మతి చేసుకొని ఎకరం విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా సాగు చేపట్టారు.

### ప్రత్యేక శ్రద్ధతో గిరి రైతుల సాగు

చింతపల్లి మండలంలో గొందిపాకలు, చిక్కుడుబట్టి, చినబరడల, పెదబరడ మొదలైన గ్రామాల్లో రైతులకు ఐటీడీఏ గతంలో వివిధ రకాల పండ్ల మొక్కలతోపాటు అవకాడో మొక్కలను పంపిణీ చేసింది. రైతులు ఈ మొక్కలను తమ పొలాల్లో వేసి పెంచుతున్నారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దవై దిగుబడులను ఇస్తున్నాయి. ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది.

### ఔషధ గుణాలు, పోషకాలు అధికం

అవకాడో పండు ఇతర పండ్ల మాదిరిగా కాకుండా అత్యధిక పోషకాలు, ఔషధ గుణాలు కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు, పోషకాల నిపుణులు గుర్తించారు. ప్రధానంగా ఈ పండు క్యాన్సర్ కారకాలను నిరోధించడంతోపాటు కంటి చూపు, మధుమేహం, స్థూలకాయం తగ్గుదలకు, సంతానోత్పత్తికి, జీవక్రియ మెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు.

### చింతపల్లిలో కొత్త రకాలపై పరిశోధనలు

అవకాడో పండ్లకు దేశీయంగానే కాకుండా విదేశాల్లోను మంచి గిరాకీ ఉంది. దీనిని గుర్తించి చింతపల్లి ఉద్యానవన పరిశోధన స్థానంలో గత ఏడాది టికెడి-1, హెూస్ మొక్కల సాగు చేపట్టగా ఈ ఏడాది కొత్తగా పింకిర్టన్, ఫ్యూర్ట్, రీడ్ వంటి కొత్త రకాలను ఇక్కడికి తీసుకువచ్చి పరిశోధనలు జరుపుతున్నాం. గిరిజన రైతాంగం పండించి ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముతున్న అవకాడోకు శాస్త్రీయ నామం లేదు. దాంతో పంటకు మంచి గిట్టుబాటు ధర లభించడంలేదు. ప్రస్తుతం మా క్షేత్రంలో గత ఏడాది మూడు వెరైటీలు, ఈ ఏడాది 3 రకాలపై పరిశోధనలు జరుపుతున్నాం. ఈ కొత్త రకాలను శాస్త్రీయ నామంతో మార్కెట్‌లో ప్రవేశపెట్టవచ్చు. దీంతో మంచి ధర వస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ, మిరియాలు పంటల వలే ఈ అవకాడో పంటను విస్తరించడానికి మేలైన రకాల కోసం ప్రయోగాలు చేపడుతున్నాం.

# భారత్‌-పాక్ ఘర్షణలో జోక్యం చేసుకోబోమని స్పష్టికరణ

పాక్ చెయ్యి వదిలేసిన అమెరికా

గతంలో ఘర్షణ జరిగిన ప్రతిసారీ

పాక్‌కు అమెరికా వత్తాసు

ఈసారి పాక్ బుద్ధి తెలిసి దూరం

పెట్టిన ట్రంప్ యంత్రాంగం

విస్పష్టమైన ప్రకటన చేసిన

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

దిక్కు తోచని స్థితిలో దాయాది దేశం..



గిల్లి కయ్యం పెట్టుకోవటం.. గట్టిగా నాలుగు దెబ్బలు తగిలేసరికి అమెరికా కాళ్లపై పడి కాపాడాలని వేడుకోవటం.. ఆ దేశం వెంటనే రంగంలోకి దిగి భారత్‌కు నచ్చజెప్పి వెనక్కు తగ్గేలా చేయటం.. 1971 నుంచీ పాకిస్తాన్ తీరు ఇదే. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. పాకిస్తాన్ దుష్టబుద్ధి అమెరికా పాలకులకు కూడా తెలిసి వచ్చింది. పొరుగుదేశంతో నువ్వు గొడవ పెట్టుకుంటే నిన్ను నేనెందుకు కాపాడాలని అమెరికా నిలదీస్తోంది. 'భారత్%-%పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు'అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో దాయాది దేశానికి దిక్కు తోచటం లేదు.

### కాపాడుతూ వచ్చిన అమెరికా

1971 యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2001లో ఘర్షణ, 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ వైమానిక దాడులు.. ఇలా భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న ప్రతిసారీ పాకిస్తాన్ పాలకులు రాత్రికి రాత్రి అమెరికాలో వాలిపోయి కాపాడాలని ఆ దేశ పెద్దలకు మొరపెట్టుకున్నారు. నాడు పాకిస్తాన్ పక్షపాతిగా ఉన్న అమెరికా అడిగిందే తడవుగా రంగంలోకి దిగి భారత్‌తో చర్చలు జరిపి శాంతించేలా చేసేది. 1971 యుద్ధ సమయంలో పాక్‌కు మద్దతుగా ఏకంగా అణ్వాయుధాలు గల విమాన వాహక నౌక యూఎస్ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజ్ నాయకత్వంలో 7వ ఫ్లీట్‌ను బంగాళాఖాతంలో మోహరించింది. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్‌ను ఉగ్రమూకల ముసుగులో పాక్ సైన్యం ఆక్రమించింది. ఆలస్యంగా గుర్తించిన భారత సైన్యం.. భీకర దాడులతో వారిని తరిమికొట్టింది. అంతటితో వదలకూడదని పాక్‌పై సైనిక చర్యకు ప్రణాళిక వేసింది. భారీగా యుద్ధ ట్యాంకులు, ఆయుధాలను సరిహద్దులకు తరలించింది. తన గూఢచారి ఉపగ్రహాల ద్వారా ఈ విషయాన్ని అమెరికా పసిగట్టి పాక్‌కు ఉప్పందించింది. దీంతో భయపడిన నాటి పాక్ ప్రధాని నవాజ్‌షరీఫ్.. అమెరికాకు పరుగు పెట్టి అప్పటి అగ్రరాజ్య అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో సమావేశమయ్యాడు. మొదట కార్గిల్‌ను తాము ఆక్రమించలేదని బుకాయించిన నవాజ్‌షరీఫ్.. క్లింటన్‌తో సమావేశం తర్వాత 1999, జూలై 12న కార్గిల్ నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు ప్రకటించటం గమనార్హం. 2001లో పాక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటుపై దాడి చేయటంతో రెండు దేశాలు మరోసారి యుద్ధం ముందు నిలిచాయి. ఆ సమయంలో కూడా పాక్‌ను కాపాడేందుకు అమెరికా జోక్యం చేసుకుంది. తన రాయబారిని ఢిల్లీకి పంపి భారత్‌ను శాంతింపజేసింది. ఇలా దౌత్యంతోపాటు ఎప్పటికప్పుడు ఆయుధాలు, అత్యాధునిక యుద్ధ విమానాలు కూడా సరఫరా చేస్తూ పాకిస్తాన్‌ను అగ్రరాజ్యం కాపాడుతూ వచ్చింది. ఎఫ్-16 సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను కూడా పాక్‌కు అందించింది.

### కాలం మారింది.. కథ అడ్డం తిరిగింది

చాలాకాలంపాటు ఆత్మరక్షణ విధానాన్నే అవలంబించిన భారత్.. కొంతకాలంగా దూకుడుగా వెళ్తోంది. అంతర్జాతీయ సమాజంలో పేరుప్రతిష్టలు పెంచుకోవటంతోపాటు తెలివైన దౌత్య విధానాలతో కొత్త మిత్రులను సంపాదిస్తోంది. ఈ క్రమంలో భారత్ పట్ల అమెరికా వైఖరిలోనూ స్పష్టమైన మార్పు వచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. జేడీ వాన్స్ ప్రకటనే అందుకు ఉదాహరణ అని పేర్కొంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణపై ఇటీవల ఆయన ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో స్పష్టమైన ప్రకటన చేశారు. 'చూడండి.. ఆయుధాలు వదిలేయాలని భారత్‌కుగానీ, పాకిస్తాన్‌కు గానీ మేము చెప్పలేము. ఈ ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కూడా కాదు. దౌత్య మార్గాల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని మేము మొదటి నుంచీ చెబుతున్నాం. ఈ ఘర్షణ తీవ్రస్థాయి యుద్ధంగా, అణు యుద్ధంగా మారబోదనే నమ్ముతున్నాం'అని వాన్స్ పేర్కొన్నారు. వాన్స్ ప్రకటనతో దిక్కుతోచని స్థితిలో పడిన పాక్‌పై.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు మద్దతుదారైన నిక్కీ హేలీ మరో బాంబు వేశారు. పహల్గాంలో సామాన్యులను చంపిన ఉగ్రవాదులను శిక్షించే హక్కు, అధికారం భారత్‌కు ఉన్నాయని ఆమె ఎక్స్ వేదికగా స్పష్టంచేశారు. బాధితురాలిగా నటించొద్దని పాక్‌కు చురకలంటించారు.

## ఈసారి దేశంలో ముందుగానే వర్షాలు : ఐఎండి



న్యూఢిల్లీ : ఈసారి దేశంలో వర్షాకాలం ముందే రానుంది. మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ వెల్లడించింది. ఒకవేళ అధికారులు అంచనా వేసినట్లు ముందుగానే రుతుపవనాలు కేరళను చేరితే, అప్పుడు 2009 తర్వాత ఈ ఏడాది తొలిసారి వర్షాకాలం ముందుగా వచ్చినట్లవుతుందని ఐఎండి వెల్లడించింది. 2009 సంవత్సరంలో మే 23వ తేదీన నైరుతీ కేరళను తాకినట్లు ఐఎండీ డేటా తెలుపుతుంది. సాధారణంగా జూన్ ఒకటో తేదీ సమయానికి కేరళలోకి నైరుతీ రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ రుతుపవనాల వల్లే దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత జూలై 8వ తేదీలోగా దేశవ్యాప్తంగా ఆ రుతుపవనాలు విస్తరిస్తాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఆగ్నేయ దిశ నుంచి తిరోగమనం అవుతాయి. అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తిగా ఆ రుతుపవనాలు వెళ్లిపోతాయి. 2025 వర్షాకాలంలో.. సాధారణం కన్నా అధికంగానే వర్షం కురుస్తుందని ఏప్రిల్‌లో ఐఎండీ వివరించిన సంగతి విదితమే. ఎల్ నినో పరిస్థితులు ఉండబోవని ఐఎండీ పేర్కొన్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఈసారి నాలుగు నెలల్లో వర్షపాతం సాధారణ స్థాయి కన్నా ఎక్కువే ఉంటుందని ఎర్త్ సైన్సెస్ శాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ తెలిపారు. ఈసారి వర్షాకాలం ముందే రానున్నదని, మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ తెలిపింది.

## జగన్ జడ్ ప్లస్ భద్రత కేసులో కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం

వేసవి సెలవుల తర్వాత విచారణ



అమరావతి : సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్ఎస్‌జితో కూడిన జెడ్ ప్లస్ భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులివ్వాలంటూ మాజీ సిఎం వైఎస్ జగన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రతివాదులైన కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్, సిఆర్‌పిఎఫ్ డిజి, నేషనల్ సెక్యూర్టీ గార్డ్ (ఎన్ఎసి) డిజి, రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణ వేసవి సెలవుల తర్వాత జరుపుతామని జస్టిస్ ఎస్ సుబ్బారెడ్డి ప్రకటించారు. జగన తరపున న్యాయవాది వై నాగిరెడ్డి వాదిస్తూ, పిటిషనర్‌కు భద్రత కల్పన విషయంలో రాష్ట్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం లేనందున సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్ఎస్‌జీ భద్రత కల్పించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు గతంలోనే పిటిషనర్ కేంద్ర హోంశాఖకు వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. జగన్‌కు ప్రాణహాని ఉందని, రాష్ట్రంలో ఇటీవల జగన్ చేసిన పర్యటనల సమయంలో జరిగిన ఘటనల ను పరిశీలిస్తే ప్రమాదం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి పొన్నారావు ప్రతివాదన చేస్తూ, కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరారు. రాష్ట్రం తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, జగన్ ఇదే తరహా వ్యాజ్యాన్ని గతంలోనే దాఖలు చేశారని గుర్తు చేశారు. వాదనల తర్వాత హైకోర్టు, ప్రతివాదులకు నోటీసులిచ్చి విచారణను వాయిదా వేసింది.

## శ్రీనగర్, చండీగఢ్‌లలో భారీ పేలుళ్లు



శ్రీనగర్ : భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రతరమవుతున్న వేళ అమృత్‌సర్, పఠాన్‌కోట్, శ్రీనగర్, చండగఢ్, జమ్మూ, పూంఛ్‌లలోని ప్రజలు అరచేత ప్రాణాలు పట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్, చండీగఢ్‌పై పాకిస్తాన్ మరోసారి దాడులకు తెగబడింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. శుక్రవారం రాత్రి నుంచి శ్రీనగర్ విమానాశ్రయం సహా అనేక ప్రాంతాలపై పాకిస్థాన్ వరుస కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత సైన్యం విజయవంతంగా అడ్డుకుంది. అయితే, విమానాశ్రయం సహా కీలకమైన స్థావరాల సమీపంలో పేలుడు జరిగినట్లు శబ్దాలు వచ్చాయని అధికారులు తెలిపారు. పేలుడు శబ్దాలు వినిపించిన వెంటనే నగరంలో సైరన్లు మోగాయని తెలిపారు. లోయలోని చాలా ప్రాంతాల్లో బ్లాక్‌అవుట్ అమలులో ఉందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి గుజరాత్‌లోని భుజ్ వరకూ, అంతర్జాతీయ సరిహద్దుతో పాటు పాకిస్తాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి 26 ప్రదేశాల్లో డ్రోన్లు కనిపించాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. " భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. ఇలాంటి గగతనతల దాడులన్నింటినీ ట్రాక్ చేస్తూ, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలతో నిర్వీర్యం చేస్తున్నాయి " అని ఆర్మీ పేర్కొంది.ు

## 'శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి'



చైనా : " శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి " అని చైనా మరోసారి పిలుపునిచ్చింది. భారత్ – పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో. ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం కోసం అంతర్జాతీయంగా పలు దేశాలు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలో గత శుక్రవారం చైనా స్పందిస్తూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. మరోసారి చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. " భారత్– పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకుఅవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం"అని బీజింగ్ పేర్కొంది.

# రియల్‌టైమ్ నిఘా పెట్టడంలో దిట్ట

తుర్కియే సోంగర్లు

పాకిస్తాన్ దాడులు వీటితోనే..

ప్రమాదకర డ్రోన్లుగా గుర్తింపు

మెషీన్‌గన్స్, క్షిపణులు

ప్రయోగించగల సత్తా



భారత త్రివిధ దళాల ముప్పేట దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్తాన్.. కొత్త కుయుక్తులతో యుద్ధానికి దిగుతోంది. సంప్రదాయ ఆయుధాలకు బదులుగా అత్యాధునిక డ్రోన్లతో భారత్‌పై దాడులు చేసేందుకు ప్రయత్నిస్తోంది. వీటిలో పాక్ మిత్రదేశం తుర్కియే తయారుచేసిన అత్యంత ప్రమాదకరమైన అసిస్‌గార్డ్ సోంగర్ సాయుధ యూఏవీలు ఉండటం కాస్త కలవరపెడుతోంది. ఎందుకంటే ఆధునిక యుద్ధ పద్ధతుల్లో సోంగర్ డ్రోన్లు సమర్థవంతమైనవిగా నిరూపించుకున్నాయి. వీటిని బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చు. గురువారం రాత్రి భారత్‌లోని 36 మిలిటరీ, పౌర లక్ష్యాలపై సోంగర్ డ్రోన్లతోనే పాక్ దాడిచేసినట్లు మన రక్షణ శాఖ ప్రకటించింది. వాటిని సమర్థంగా కూల్చేసినట్లు శుక్రవారం మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. సోంగర్ డ్రోన్లను సమర్థంగా అడ్డుకోగల గగనతల రక్షణ వ్యవస్థలు మనకు ఉన్నప్పటికీ.. వాటిని తక్కువగా అంచనా వేయకూడదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

### సోంగర్ డ్రోన్ల ప్రత్యేకతలు ఇవీ..

సోంగర్ డ్రోన్లను తుర్కియేలోని అంకారా కేంద్రంగా పనిచేస్తున్న అసిస్‌గార్డ్ సంస్థ తయారుచేసింది. వీటిని 2019 నుంచి వినియోగిస్తున్నారు. ఈ డ్రోన్లు స్వయంచాలితంగా ప్రయాణించి లక్ష్యాలపై దాడులు చేసి తిరిగి గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌కు చేరుకోగలవు. రిమోట్ కంట్రోల్‌తో కూడా నియంత్రించవచ్చు. ఆధునిక యుద్ధ తంత్రంలో ఇవి కీలకంగా పనిచేయగలవు. సరిహద్దులు దాటి దాడులు చేయటంలో వీటికి మంచి రికార్డు ఉంది.

### ప్రమాదకర సాయుధ డ్రోన్

సోంగర్ డ్రోన్‌కు ఒక అత్యాధునిక ఆటోమేటిక్ మెషీన్ గన్ అమర్చబడి ఉంటుంది. చిన్నపాటి క్షిపణులను కూడా ఇది ప్రయోగించగలదు. 81 ఎంఎం మోర్టార్ రౌండ్స్‌ను పేల్చగలదు. వ్యక్తులు, వాహనాలు, ఎంపికచేసిన చిన్నపాటి లక్ష్యాలపై సమర్థంగా దాడి చేయగలదు.

### ఫ్లైట్ పెర్ఫార్మెన్స్

సోంగర్ డ్రోన్లు 45 కిలోల బరువును మోసుకెళ్లగలవు. పేలోడ్ లేకుండా ఏకబిగిన 25 నుంచి 30 నిమిషాల వరకు గగనతలంలో ఎగరగలవు. గ్రౌండ్ కంట్రోల్ స్టేషననుంచి 3–5 కిలోమీటర్ల దూరం వరకు ఇవి దాడులు చేయగలవు. సముద్రమట్టం నుంచి 2,800 మీటర్లు, భూ మట్టం నుంచి 400 మీటర్ల ఎత్తువరకు ఇవి ఎగరగలవు.

### రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్

లక్ష్యాలపై నిఘా పెట్టడంలో కూడా సోంగర్ డ్రోన్లది అందెవేసిన చెయ్యి. ఇవి గగనతలంలో ఎగురుతూ గ్రౌండ్ స్టేషన్‌కు రియల్‌టైమ్ (ప్రత్యక్షంగా)లో వీడియోలు, చిత్రాలను పంపగలవు. దాడుల తర్వాత జరిగిన నష్టాన్ని కూడా విశ్లేషించి వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు పంపుతాయి. రాత్రి–పగలు అన్న తేడా లేకుండా ఎలాంటి వాతావరణంలో అయినా ఈ డ్రోన్లు నిఘా పెట్టగలవు. రాత్రిపూట వీడియోలు, చిత్రాలు తీసేందుకు వీటిలో ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలు ఉంటాయి.

### స్వయంచాలితం

ఈ డ్రోన్లను గ్రౌండ్ స్టేషన్ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నియంత్రించవచ్చు. అవసరమైతే వాటికవే స్వయంగా ఎగురుతూ నిర్దేశిత లక్ష్యాలపై దాడులు చేయగలవు. గ్రౌండ్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయినా వాటికవే తిరిగి స్టేషన్‌ను వెతుక్కుంటూ తిరిగి రాగలవు. బ్యాటరీలో చార్జింగ్ తగ్గిపోయినా వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు వచ్చేస్తాయి. దీంతో వీటిని నియంత్రించేవారికి పని సులువు అవుతుంది.

### గుంపుగా దాడిచేయగల సామర్థ్యం

సోంగర్ డ్రోన్లు ఒక్కొక్కటిగా నిర్దేశించిన లక్ష్యాలతోపాటు దాడులు చేయటంతోపాటు గుంపులుగా కూడా వెళ్లి దాడులు చేయగలవు. పదుల సంఖ్యలో ఒకేసారి ఆకాశంలోకి ఎగిరినప్పుడు స్వయంగా సమన్వయం చేసుకుంటూ లక్ష్యంపై నలు దిక్కుల నుంచి దాడి చేస్తాయి. శత్రువు రక్షణ వ్యవస్థను గందరగోళపర్చి సమర్థంగా దాడులు చేయగల సత్తా వీటికి ఉంది. గురువారం భారత్‌లోని పలు లక్ష్యాలపై ఇలాగే దాడులు చేసినట్లు గుర్తించారు.

# భారతీయుల రూటే.. సపరేటు

పెరుగుతున్న

నాయకత్వ లక్షణాలు


కష్టపడితేనే.. కలదు సుఖం

అని నమ్ముతున్న ప్రజలు

ఆమ్రోప్ పరిశోధనా సంస్థ

అధ్యయనంలో వెల్లడి

అమరావతి : ఋగ్వేదంలోనే యోగా గురించి ప్రస్తావించాం. సింధు లోయ నాగరికతలోనే టాయిలెట్లను వినియోగించాం. గూస్బెర్రీ వంటి మొక్కల సారాన్ని వినియోగించి షాంపూలు తయారు చేశాం.. 'సున్నా'కు విలువ కనిపెట్టి ప్రపంచానికి అందించాం. ఇలా విశ్వజగతికి భారతీయులు ఆది నుంచి నాయకులుగానే పరిచయమయ్యారు. నేటికీ అదే విధంగా ఉండేందుకు, గ్లోబల్ లీడర్లుగా పిలిపించుకునేందుకు భారతీయులు ఇష్టపడుతున్నారు. అందుకోసమే కష్టాన్నీ సంతోషంగా స్వీకరిస్తున్నారు. ప్రపంచ ప్రముఖ కార్యనిర్వాహక పరిశోధన సంస్థ అయిన అమ్రోప్ నిర్వహించిన అధ్యయనంలో భారత్ ప్రజల తాజా మనోగతం ఆవిష్కృతమైంది. గ్లోబల్ సౌత్ దేశాలైన భారత్, చైనా, బ్రెజిల్‌తోపాటు పాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, పోలాండ్‌లో పని వైఖరిపై అమ్రోప్ తాజాగా అధ్యయనం జరిపింది.కష్టించి పనిచేయడం వల్లనే గుర్తింపు లభిస్తుందని, జీవితం సంతృప్తికరంగా ఉంటుందని, ఆశయం నెరవేరుతుందని భారతీయులు నమ్ముతున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. ఈ సర్వేలో 20 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల బ్యాచిలర్ డిగ్రీ, అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్న 8 వేల మంది నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి దేశం నుంచి వెయ్యి మంది సర్వేలో పాల్గొన్నారు.



### అధ్యయనంలోని ముఖ్యాంశాలు:

భారతీయుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతున్నాయి. 92 శాతం మంది పని చేయడంలోనే సంతోషం ఉందని అంటున్నారు. 73% మంది మంచి ఉద్యోగం, జీవితం ఉండాలని కోరుకుంటున్నారు. '75% మంది కష్టపడి పనిచేయడం సాధారణంగా మనిషి ధర్మమని నమ్ముతున్నారు. 42% మంది వారానికి 40 గంటలకు మించి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది ఫ్రాన్స్‌లో 16 శాతంగా ఉంది. 76 శాతం మంది భారతీయ నిపుణులు ఒక కంపెనీని నడిపించాలని లేదా తామే సొంతంగా ఒక సంస్థను నిర్వహించాలని కోరుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారు 36% కాగా, అమెరికాలో 49% మంది ఉన్నారు. తామేంటో నిరూపించుకునేలా పనిచేయాలని 73% మంది భారతీయులు అనుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారి సంఖ్య 41 శాతం మాత్రమే ఉంది. మన దేశంలో 84 శాతం మందికి చదువు, వ్యాపారం, ఉద్యోగం వంటి మంచి కెరీర్ ముఖ్యంగా భావిస్తున్నారు. 'పాశ్చాత్య దేశాల్లో మాత్రం 62% మంది తాము కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తామని పేర్కొనడం గమనార్హం. ' రాజకీయ నాయకుడిగా ఉండేందుకు మాత్రం ప్రపంచ వ్యాప్తంగా 40 శాతం మంది ఇష్టపడటం లేదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com